ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు జిల్లా వార్తలు

3

బుధవారం 17 ఏప్రిల్ 2024



తెనాలి బోసురోడ్డులో చలువ పందిళ్లు

శ్రీరామ జయజయరామ



తెనాలి గాడిబావి సెంటర్‌లో సిద్ధమైన కల్యాణ వేదిక

- జిల్లా అంతటా నేడే నవమి వేడుకలు
- కల్యాణోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

బాపట్ల, తెనాలిఅర్బన్, ఏప్రిల్ 16: శ్రీరామ.. జయజయ రామ అంటూ భక్తులు నవమి వేడుకలకు సిద్ధమయ్యారు. బుధ వారం వాడవాడలా శ్రీరామనవమి వేడుకలకు విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. ఆలయాలతో పాటు కూడళ్లలో ఏర్పాటు చేసిన పందిళ్లను విద్యుత్ దీపాలు, మామిడాకులు, అరటి బోదెలు, పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీసీ తారాముల కల్యాణోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఆంజ నేయస్వామి దేవాలయాల్లో కూడా సీతారామ కల్యాణోత్సవాలను నిర్వహించనున్నారు. జిల్లా అంతటా కన్నుల పండువగా సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించను న్నారు. ఇందుకోసం భక్తులు భారీగా ఏర్పాట్లు చేశారు. పల్లెలు.. పట్టణాల్లో వేడుకల కోసం ఏర్పాటు చేసిన పం దిళ్లు, రామాలయాలు భక్తిపారవశ్యంతో మారుమోగిపోతున్నాయి. గుంటూరు, బాపట్ల, నరసరావుపేట తదితర ప్రాంతాల్లో నవమి వేడుకలను వైభవంగా నిర్వహించేం దుకు భక్తులు భారీగా ఏర్పాట్లు చేశారు. సీతారాముల కల్యాణానికి మహిళలు తలంబ్రాలు సిద్ధం చేశారు.

తెనాలిలో అంగరంగ వైభవంగా..

అపర భద్రాద్రిగా వినతికెక్కిన తెనాలిలో వైభవంగా నవమి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. పట్టణంలోని మెయిన్ రోడ్డు మొత్తం గాడిబావి సెంటర్ నుంచి గాంధీ చౌక్ వరకు చలువ పందిళ్లతో తీర్చిదిద్దారు. గాడిబావి సెంటర్‌లోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆల యాన్ని కల్యాణం కోసం ముస్తాబు చేశారు. 1919లో బ్రిటీష్ ప్రభుత్వం నవమి పూజలకు అంగీకరించకపోవ డంతో గ్రామస్తులంతా కలిసి రాత్రికి రాత్రి చిన్న ఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దీంతో దొంగరాముని గుడిగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది. భద్రాచలంలో ఉన్న విధంగా ఇక్కడ శ్రీసీతారామ చంద్రులు ఒకేశిలపై ఉండటం విశేషం. క్రమేణా ఆలయాన్ని అభివృద్ధి చేసి ప్రతిఏటా ఉగాది నుంచి నవమి వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 92 ఏళ్లగా ఈ మందిరంలో ఉత్సవాలు చేస్తున్నారు. ఇక పట్టణంలోని పలు రా మా లయాల వద్ద చ లువ పందిళ్లు వేసి కమిటీల ఆధ్వర్యంలో శ్రీసీతారాము ల కల్యాణాన్ని కన్నుల పండు వగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.



నవమి వేడుకులకు ముస్తాబు అవుతున్న పొన్నూరులోని తెలగపాలెం రామ మందిరం



సీఈవో నిర్వహించిన వీసీకి హాజరైన కలెక్టర్, కమిషనర్

రేపే నోటిఫికేషన్

- ఆ వెంటనే నామినేషన్ల స్వీకారం
- తొలి రోజున దశమి, రెండో రోజు ఏకాదశి
- ఈ రెండు రోజుల్లోనే ఎక్కువ నామినేషన్లకు అవకాశం

గుంటూరు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ గురువారం వెలువడనుంది. మూడు జిల్లాల కలెక్టర్లు ఆ రోజున ఉదయం 10.30 గంటలకు కార్యాలయాలకు వచ్చి నోటిఫికేషన్లను విడుదల చేయనున్నారు. ఆ వెంటనే ఎక్కడికక్కడ ఆర్‌వో కార్యాలయాల్లో ఆయా అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకారాన్ని ప్రారంభిస్తారు. 18న దశమి, 19న ఏకాదశి మంచి రోజులు కావడంతో పలువురు అభ్యర్థులు ఈ రెండు రోజుల్లోనే నామినేషన్లు దాఖలు చేయాలని నిర్ణయించుకున్నారు. అలానే వచ్చే వారం పౌర్ణమి కూడా ఉండటంతో నామినేషన్ల ఘట్టం ముగిసేవరకు ఎలాంటి దుర్ముహూర్తాలు లేవని పురోహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పేరుబలాన్ని బట్టి ఏదైతే మంచి రోజో ఆ తేదీన నామినేషన్ దాఖలుకు మరికొందరు సిద్ధమౌతున్నారు. నామినేషన్ల ఘట్టం ఈ నెల 18నుంచి 25వరకు కొనసాగనుంది. ఈ నెల 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఆ తర్వాత ఈ నెల 29న సాయంత్రం వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. అనంతరం పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. ఆ తర్వాతే బ్యాలెట్ పేపర్ ముద్రణ ప్రారంభమౌతుంది. అప్పటి నుంచి ఎన్నికల ప్రచారాలు హోరెత్తుతాయి.

22న పెమ్మసాని, మాధవి..

టీడీపీకి చెందిన ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి తదితరులు 22న నామినేషన్లు దాఖలు చేయనున్నారు. నామినేషన్ల సందర్భంగా భారీ ర్యాలీలు నిర్వహించి రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో అభ్యర్థిత్వాలను దాఖలు చేయాలని భావిస్తున్నారు. ఒకే రోజున వేర్వేరు పార్టీల అభ్యర్థుల నామినేషన్లు ఉంటే వారికి వేర్వేరు సమయాలు, వేరే రూట్లు కేటాయించాలని పోలీసులు నిర్ణయించారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. అభ్యర్థితో పాటు కేవలం బలపరిచే వారిని మాత్రమే లోనికి అనుమతించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఎన్నికల ప్రక్రియకు సిద్ధంకండి

ఈ నెల 18న నోటిఫికేషన్ జారీతో ప్రారంభమయ్యే ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారులు అందరూ సిద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. సచివాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో మంగళవారం మీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించడంతో పాటు ప్రతి రోజూ క్రమం తప్పకుండా నివేదికలను పంపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల గుర్తింపు కార్డుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్యాల యాల్లో, పోస్టాఫీసుల్లో ఏమాత్రం ఎపిక్ కార్డులు పెం డింగ్ లేకుండా చూడాలన్నారు. మే 4వ తేదీలోగా పెండింగ్‌లో ఉన్న కార్డుల పంపిణీని పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, డీఆర్‌వో పెద్ది రోజా, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

పింఛన్లతో.. సరి



మాది సంక్షేమ ప్రభుత్వం.. దేశంలో మరెవ్వరూ సంక్షేమంలో మాతో పోటీ పడలేరు.. అని చెప్పుకుంటూ వస్తోన్న పాలకులు సామాజిక పింఛన్ల పంపిణీ తో సరిపెడుతున్నారు. మిగిలిన పథకా లకు బటన్లు నొక్క డానికే పరిమితమవు తున్నారు. ఎన్నికల ఏడాదిలో హడావుడిగా పలు పథకాలకు బట న్లు నొక్కి సరి పెట్టారు. ఆసరా, చేయూత, విద్యా దీవెన తదితర పథకాలకి సంబంధించిన నగదు విడుదల చేయకుండా పాలకులు పట్టించుకోలేదు. నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నగదు ఖాతాదారుల్లో పడక పోవడంతో లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వివిధ పథకాలను వాయిదాలు వేస్తూ వచ్చిన ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు హడా వుడిగా బటన్లు నొక్కిందే కాని నగదు విడుదల చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని సమాచారం.

గుంటూరు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి)

- ఎన్నికల నోటిఫికేషన్‌కు 4 నెలల ముందు బటన్ నొక్కినా ఆసరా అందలేదు.
- నోటిఫికేషన్‌కు 45 రోజుల ముందు ప్రారంభించిన విద్యాదీవెన విడుదల కాలేదు.
- నోటిఫికేషన్‌కు నెలన్నర క్రితం బటన్ నొక్కిన చేయూత ఊసేలేదు.



- అమలుకాని మిగిలిన పథకాలు
- బటన్లు నొక్కినా ఖాతాల్లో పడని నగదు
- ఆసరా, చేయూత, విద్యాదీవెన లబ్ధిదారుల నిరీక్షణ
- మూడు జిల్లాల్లో 10 లక్షల మంది ఎదురుచూపులు

ఈ పథకాల గురించి పట్టించుకోని పాలకులు పింఛన్లతో సరిపెడుతున్నారు. నాలుగు నెలలుగా పింఛన్లు మాత్రం ఠంచన్‌గా అందజేస్తూ మిగిలిన పథకాలకు సంబంధించి బటన్లు నొక్కేందుకే పరిమితమవుతున్నారు. ముఖ్యమంత్రి జగన్ బటన్లు నొక్కి నెలలు గడుస్తున్నా ఆయా పథకాల లబ్ధిదారులకు ఇప్పటి వరకు కూడా నగదు అందలేదు. అదే పింఛన్లను ప్రతీ నెల పంపిణీ చేస్తున్న పాలకులు బటన్లు నొక్కిన పథకాలకు సంబంధించిన లబ్ధి గురించి మాత్రం నోరు మెదపడటంలేదు.ఆసరా, విద్యాదీవెన, చేయూత పథకాల లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అదేమంటే ముఖ్యమంత్రి బటన్లు నొక్కారు కదా.. త్వరలో ఖాతాల్లో నగదు జమ అవుతుందంటూ అధికారులు కాలక్షేపం చేస్తున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో ఈ నెలలో వలంటీర్లతో పింఛన్ల పంపిణీ నిలిచిపోగా అందుకు కారణం ప్రతిపక్షాలు అని ఆరోపించింది. అయితే నాలుగు నెలలుగా వివిధ పథకాల నగదు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాకపోవడానికి కారణం ఎవరో ప్రభుత్వ పెద్దలే చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు.

అడ్రస్ లేని ఆసరా..

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఆసరా పథకం ద్వారా డ్వాక్రా రుణమాఫీ అర్హత పొందిన మహిళలు 7 లక్షల మంది ఉన్నారు. వారికి ప్రభుత్వం నాలుగు దఫాలుగా 2,800 కోట్ల రూపాయలు రుణమాఫీ కింద నగదు చెల్లించాలి. వాయిదాల పద్ధతిలో నాలుగేళ్లలో మూడు సార్లు మాత్రమే నిధులు విడుదల చేసిన ప్రభుత్వం నాలుగో దఫా కింద ఈ ఏడాది జనవరి 23న ముఖ్యమంత్రి బటన్ నొక్కారు. నాలుగో విడతలో రూ.700 కోట్లు రుణ మాఫీ జరగాలి. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్‌డీఏ). పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) శాఖల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లో విభజిత గుంటూరు జిల్లాలో 29,322 డ్వాక్రా సంఘాలకు చెందిన 2 లక్షల 86వేల మందికి 246 కోట్ల రూపాయలు, పల్నాడు జిల్లాలో 25,168 గ్రూపుల్లో 2,47,833 మందికి ఆసరా కింద రూ.190 కోట్ల రూపాయలు, బాపట్ల జిల్లాలో 30,604 గ్రూపులకు చెందిన మూడు లక్షల మందికి రూ.263 కోట్లు ఆసరా పథకం కింద నాలుగో విడత రుణ మాఫీ జరగాలి. కానీ ఈ రోజు వరకూ లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో నగదు అందలేదు. బటన్ నొక్కి నాలుగు నెలలు పూర్తయినా ఇప్పటికీ లబ్ధిదారుల్లో అత్యధికులకు ఆసరా రుణమాఫీ డబ్బులు పడలేదు. అక్కడక్కడా అరకొరగా ఆసరా డబ్బు పడినా, ఆ తర్వాత ఆగిపోయింది. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఆ ఊసే లేకుండా పోయింది. కానీ లబ్ధిదారులు ప్రతి రోజూ బ్యాంకులకు వెళ్లి నిరాశగా వెనుతిరుగుతున్నారు.

చేయూతలో జాప్యం

చేయూత పథకం ద్వారా 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న డ్వాక్రా మహిళలకు 4 విడతల్లో రూ.75 వేలు ఇస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 2 లక్షల 70 వేల మంది లబ్ధిదారులను ప్రభుత్వం గుర్తించింది. వారందరికీ నాలుగో విడత చేయూత కింద రూ.425 కోట్లు అందాలి. మార్చి 7న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ పథకానికి సంబంధించి బటన్ నొక్కారు. కానీ ఈరోజు వరకూ చాలా మందికి చేయూత దక్క లేదు. దాదాపు మూడో వంతు మందికి నగదు అంద లేదని తెలుస్తోంది. కాగా అధికారులు మాత్రం అందరికీ అందిందని చెప్పి చేతులు దులిపేసుకుంటున్నారు. పథకానికి సంబంధించి బడ్జెట్ కేటాయింపులు కూడా లేవని వార్తలు వస్తున్నా అధికారులు మాత్రం ఇచ్చేశామని చెప్పడం విడ్డూరంగా ఉంది. కానీ లబ్ధిదారులు రెండు నెలలుగా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.



ఊసేలేని విద్యాదీవెన

మార్చి నెల 1న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన మూడో విడత పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద ఉమ్మడి జిల్లాలోని 35 వేల మంది విద్యార్థులకు రూ.41 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటు కింద విడుదల కావాలి. ముఖ్యమంత్రి ఈ పథకానికి సంబంధించి బటన్ నొక్కి 45 రోజులైనా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని తెలుస్తోంది.

పింఛన్లపై విషం

ఎన్నికల కోడ్ నేపథ్యంలో వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. దీంతో వైసీపీ పాలకులు పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయకుండా విష ప్రచారం చేయడానికే పరిమితమయ్యారు. పైగా పింఛన్ల పంపిణీ జాప్యానికి ప్రతిపక్షాలే కారణమని ప్రకటనలతో సరిపెట్టారు. అయితే తమ అస్మదీయ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికి హడావుడిగా 13 వేల కోట్లు విడుదల చేసి, పింఛన్ల పంపిణీకి ఒక్క రూపాయి కూడా లేకుండా ఖజానాను ఖాళీ చేసిన ప్రభుత్వం, ఆ విషయాన్ని మభ్య పెట్టి లబ్ధిదారులను వంచించేందకు పూనుకుంది. పింఛన్లు ఆగిపోవడానికి కారణం ప్రతిపక్షాలేనంటూ వారిపై నెపం మోపి తాను చేతులు దులుపుకుంది. కాగా ప్రభుత్వ నిర్వాకం కారణంగా ఒక్క పింఛన్లే కాదు, ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కినా ఏ పథకమూ ఈ రోజు వరకూ సక్రమంగా అమలు జరగలేదు. ఎన్నికల షెడ్యూల్ రాకకు ముందు హడావుడిగా నొక్కిన బటన్లతో లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా పడలేదు. అందుకు కారణం ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేయడమేనని సమాచారం. ప్రజలు, ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి రావడం, సరిగ్గా అదే సమయంలో ఆర్బీఐ నుంచి అప్పు పుట్టడంతో అప్పటికప్పుడు నగదు జమ చేసి పింఛన్ల పంపిణీకి పూనుకున్నారు. సచివాలయ ఉద్యోగులతో ఇంటింటికీ వెళ్లి పంచే అవకాశమున్నా అవ్వా, తాతలు, మహిళలను నడిఎండలో గంటల కొద్దీ నిలబెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడారు.

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

- స్వేచ్ఛగా ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల నిర్వహణపై సమీక్షలో ఐజీ త్రిపాఠి ఆదేశాలు



సమావేశంలో ప్రసంగిస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, వేదికపై ఎస్పీ తుషార్ డూడీ, అధికారులు

గుంటూరు, ఏప్రిల్ 16: ఎన్నికల్లో పోలీసులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని రేంజ్ ఐజీ ఎస్ఎస్ త్రిపాఠి ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుషార్‌డూడీతో కలిసి మంగళవారం అధికారులతో ఎన్నికలపై సమీక్షించారు. ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర విధుల విషయంలో పాటించాల్సిన నిబంధనల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. నామినేషన్ దాఖలు సమయంలో అభ్యర్థులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు. ఎన్నికల్లో అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీలు సచికేత్‌షెల్కీ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, హనుమంతు, శ్రీనివాసరావు, ట్రైనీ ఐపీఎస్ మనోజ్ హెగ్డే, డీఎస్పీలు మహేష్, మహబూబ్ బాషా, పోతురాజు, రమేష్, అశోక్‌కుమార్ గౌడ్, ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, శ్రీనివాసరావు, బ్రహ్మానందం, స్వర్ణలత, ఐజీ కార్యాలయ సీఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

4 లో..

నేడు టీడీపీలోకి.. మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని

- డిప్యూటీ మేయర్ గౌస్‌తో పాటు అనుచరవర్గంతో చేరిక
- నేడు కార్యకర్తలతో గుంటూరు నుంచి ఉండవల్లికి భారీ ర్యాలీ

మూడు ముక్కలాటతో అటకెక్కిన అభివృద్ధి

- 1582వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

శబరి ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరులో కరెంట్ బుకింగ్

- వెయిటింగ్ లిస్టు టిక్కెట్లన్నీ దాదాపుగా క్లియర్
- గతంలో తిరుపతి ఛార్ట్ తర్వాత బుకింగ్‌కు నోఛాన్స్

యూపీఎస్సీలో మెరిశారు

- సీఆర్డీఏలో గ్రూప్-1 అధికారి వినీషాకు 821 ర్యాంకు
- అద్దంకి యువకుడు రాహుల్‌కు 873వ ర్యాంక్
- కోచింగ్ లేకుండా, మొదటి ప్రయత్నంలోనే ర్యాంకులు

గుంటూరు సిటీ, బాపట్ల, ఏప్రిల్ 16: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో గుంటూరు, బాపట్ల జిల్లా పరిధిలో ఇద్దరు ఉత్తమ ర్యాంకులు సాధించారు. గుంటూరు తాడేపల్లిలో నివాసం ఉంటున్న సీఆర్‌డీఏలో మున్సిపల్ కమిషనర్ హోదాలో పని చేస్తున్న గ్రూప్-1 అధికారి వినీషా 821వ ర్యాంకు, అద్దంకిలోని శ్రీనగర్‌కి చెందిన జగన్నాథం రాహుల్ 873వ ర్యాంక్ సాధించారు. వీరిద్దరూ ఎటువంటి కోచింగ్ లేకుండా, మొదటి ప్రయత్నంలోనే ర్యాంకులు సాధించడం విశేషం. ఉత్తమ ర్యాంకులు సాధించిన వినీషా, రాహుల్‌ను కుటుంబసభ్యులు, బంధువులు అభినందనలతో ముంచెత్తారు.

- సీఆర్డీఏలో మున్సిపల్ కమిషనర్ హోదాలో విధులు నిర్వహిస్తున్న బడబాగ్ని వినీషా మంగళవారం ప్రకటించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో 821వ ర్యాంక్ సాధించారు.
- వినీషా గ్రూపు-1లో విజయం సాధించి మున్సిపల్ కమిషనర్ హోదాలో సీఆర్‌డీఏలో పని చేస్తున్నారు. వినీషా తల్లి విజయభారతి రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనరేట్‌లో జాయింట్ డైరెక్టర్‌గా ఉన్నారు. తాడేపల్లిలో నివాసం ఉంటున్న వినీషా పాఠశాల విద్య నెల్లూరు నారాయణ విద్యాసంస్థల్లో జరిగింది. ఈమె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్ సాధించారు. మద్రాసులో ఐఐటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన అనంతరం మాస్టర్ డిగ్రీ కోసం అమెరికా వెళ్లారు. ఆ తర్వాత ఇక్కడికి వచ్చి 2023లో జరిగిన గ్రూపు -1లో ఎంపికై సీఆర్డీఏలో మున్సిపల్ కమిషనర్ హోదాలో పనిచేస్తున్నారు.

- జగన్నాథం రాహుల్ తల్లిదండ్రులు బాబూరావు, ప్రభావతి ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే. వీరికి ముగ్గురు పిల్లలు కాగా వారిలో మొదటి కుమారుడు రాహుల్. 1 నుంచి 5 వరకు అద్దంకిలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో, 6, 7 తరగతులు భాష్యం స్కూల్‌లో, 8 నుంచి 10వ తరగతి వరకు గుంటూరు భాష్యం స్కూల్‌లో చదివారు. విజయవాడ శ్రీచైతన్యలో ఇంటర్, ఐఐటీ మద్రాస్‌లో బీటెక్ చదివారు. మొదటి ప్రయత్నం లోనే ర్యాంకు సాధించిన రాహుల్‌కు, వారి తల్లిదండ్రులకు మాదిగ ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ కందుల గంగాధర్, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.



బడబాగ్ని వినీషా



జగన్నాథం రాహుల్



బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

మూడు ముక్కలాటతో అటకెక్కిన అభివృద్ధి

● 1582వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఏప్రిల్ 16: వైసీపీ పాలకులు అడ్డగోలు అబద్ధాలతో పాలన చేస్తున్నారని రాజధాని అమరావతికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1582వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేసింది లేదన్నారు. పోలవరం పూర్తి లేదు.. అమరావతి అభివృద్ధి అంగుళం కూడా కదల లేదు.. రాయల సీమకు నీళ్ళిచ్చిన పాపాన పోలేద న్నారు. మూడు ముక్కలాటతో అభివృద్ధిని మూట గట్టి సీఎం జగన్‌రెడ్డి అటకెక్కించాడన్నారు. ఇటువంటి వాళ్లని ప్రజా ప్రతినిధులుగా ఎలా ఎన్నుకుంటారని, ఈ సారి ముమ్మాటికి వైసీపీని ఇంటికి పంపటానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాల్లో రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి.



ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



సభలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ



ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణలకు హారతులిచ్చి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు

కూటమి గెలుపు.. అభివృద్ధికి మలుపు

● సమస్యలు పరిష్కారం కావాలంటే చంద్రబాబు సీఎం కావాలి

● నామినేషన్‌కు వేలాదిగా వచ్చి ఆశీర్వదించాలన్న ఎంపీ లావు

రాజుపాలెం, ఏప్రిల్ 16: వైసీపీ దుష్టపాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని, త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కూటమి గెలుపు రాష్ట్రాభివృద్ధికి మలుపు కావాలని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మంగళవారం మండలంలోని మొక్కపాడు, రెడ్డిగూడెం, అకులగణవరం, బీరవల్లిపాయ, కొత్తూరు, బలిజేపల్లి, ఉప్పలపాడు, ఇనిమెట్ల గ్రామాల్లో సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణతో కలిసి శ్రీకృష్ణదేవరాయలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లావు మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్నాయని, విజయంకోసం ఇప్పటీవరకు మనం చాలా కష్టపడ్డామని, ఇక ఈ తక్కువ రోజుల్లో సమష్టిగా మరింత కష్టపడాల్సి ఉందని పార్టీ నేతలకు, కార్యకర్తలకు సూచించారు. పల్నాడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తాగు, సాగునీటి సమస్య తీరాలని, అలాగే పరిశ్రమల స్థాపనతో యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని, అలాగే మహిళలు స్వయం ఆర్థికాభివృద్ధిని సాధించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే ఇవన్నీ సాకారమవుతాయని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రావటంతోనే బీసీ డిక్లరేషన్, అర్హులైన వారికి 2 సెంట్ల ఇళ్ల పట్టాలు, పార్లమెంటు పరిధిలో గ్రామాల్లో అవసరమున్న చోట సీసీ రోడ్ల నిర్మాణం చేస్తామన్నారు. రూ.10 లక్షలతో 50 షాదీ ఖానాలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. 18వ తేదీన తన నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని కోరారు.

కన్నా మాట్లాడుతూ.. 'నేను మీ మనిషిని, కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ నన్ను ఆశీర్వదించండి, మీకు అండగా ఉండి, అన్ని సమస్యలను పరిష్కరిస్తాను' అని హామీ ఇచ్చారు. రాజుపాలెం మండల ప్రజలతో నాకు ఎంతో అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాలను అభివృద్ధి చేయటమే తన ధ్యేయమన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలంటే, ప్రజలు సంతోషంగా జీవించాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాలన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

ముందుగా ఆకులగణపవరం గ్రామంలో లావు, కన్నాలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, మహిళలు వారిని గజమాలతో సత్కరించారు. మొక్కపాడు, ఆకుల గణపవరం, రెడ్డిగూడెం, బలిజేపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాలలో లావు, కన్నాలు ప్రత్యేక పూజలుచేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, జనసేన మండల అధ్యక్షుడు తోట నరసయ్య, సర్పంచ్ కణదం పద్మశ్రీను, నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, కొండ్రకుంట రాంగరావు, పూజల వెంకటకోటయ్య, మర్రి వెంకట్రామిరెడ్డి, సయ్యద్ మాబు, అంకాళ్ల ప్రభుదాసు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శనగపూల వెంకయ్య, మండల కాపు సంఘం అధ్యక్షులు పులిబండ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో..

రాజుపాలెం గ్రామంలోని ఓ కల్యాణ మండపంలో ముదిరాజుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా లావు శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు అధికారంతో పాటు నిధులు, గౌరవం ఇచ్చిన పార్టీ ఒక్క టీడీపీయేనని అన్నారు. అందుకే బీసీలంటే టీడీపీ, టీడీపీ అంటే బీసీలని ఒక నినాదంగా ఉందన్నారు. బీసీల అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉందని, అందుకే వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, బీసీ డిక్లరేషన్ వంటివి అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ-ఏ ఉన్న రిజర్వేషన్‌ను బీసీ-డీ చేయాలని ముదిరాజులు కోరగా రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన వేంటనే ఈ విషయంపై చంద్రబాబునాయుడు కేంద్రాన్ని సంప్రదించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



కొప్పురావూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న పెమ్మసాని, ధూళిపాళ్ల తదితరులు

అడుగడుగునా జన నీరాజనం

● పెమ్మసాని, ధూళిపాళ్ల రోడ్‌షోకు విశేష స్పందన



పెదకాకానిలో అభిమానుల కోలాహలం మధ్య సాగుతున్న పెమ్మసాని, ధూళిపాళ్ల ఎన్నికల ప్రచారం

పెదకాకాని, ఏప్రిల్ 16: పెదకాకాని మండలం పసుపుమయమైంది. రహదారులు కానరాని విధంగా పూలవర్షం కురిపించింది. భవనం పై అంతస్థులపై నిలబడి మరీ స్వాగతాంజలి పలికింది. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పెదకాకాని మండలం కొప్పురావూరు, వెనిగండ్ల, పెదకాకాని ప్రాంతాల్లో పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌తో కలిసి గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ మంగళవారం పర్యటించారు. కొప్పురావూరు నుంచి ప్రారంభించిన రోడ్ షో పెదకాకాని ముగింపు సభ వరకు దిగ్విజయంగా కొనసాగింది. గ్రామ గ్రామాన ప్రజలు ప్రభంజనంలా కదిలి వచ్చారు. స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ పెమ్మసాని, ధూళిపాళ్ల ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు. భవనాల పైనుంచి నిలబడ్డ యువత మహిళలు చిన్నారులు పూలవర్షం కురిపిస్తుండగా పెమ్మసాని అభివాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. ప్రధాన కూడలికి వచ్చే సరికి ఉన్నట్టుండి విద్యుత్ సరఫరా ఆగిపోయింది. అధికారులను ప్రశ్నించినా సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. దాదాపు అరగంట పాటు విద్యుత్ సరఫరా నిలిచి నిలిచిపోయింది. కాగా అభిమానుల అండ ఉన్న పెమ్మసాని సెల్‌ఫోన్ లైట్ల వెలుగుల మధ్యనే ఆయన తన ప్రచారాన్ని ముందు కొనసాగించారు. అభిమానులు, కార్యకర్తలు చైతన్య రథానికి చుట్టూ రక్షణ కవచంలా నిలబడి ప్రచార కార్యక్రమం ముందుకు సాగడానికి సహకరించారు. 'విద్యుత్ కట్ చేసినంత మాత్రాన మా ప్రయాణం ఆగదు బ్రదర్! ప్రజా విప్లవ కాంతిలో నుంచి ప్రజాయాత్ర చేసుకుంటూ వస్తాను. నేను మీలాగా మద్యం అమ్మానా? మోసం చేశానా? మైనింగ్ తవ్వానా? ఎవరికి భయపడాల్సిన అవసరం నాకు లేదు అని ఆయన స్పష్టం చేశారు. మైనింగ్‌లు తవ్వి అక్రమాలు చేసిన అవినీతి సొమ్ముతో పవన్ కళ్యాణ్‌ను ఈ సోకాల్డ్ నాయకులు ఓడిస్తారట! రాసి పెట్టుకోండి ఇప్పుడే చెప్తున్నాను, బ్రహ్మ కూడా ఈసారి పవన్ కళ్యాణ్ విజయాన్ని ఆపలేరు అని అన్నారు. ఈ వైసీపీ నాయకులకు ఆట మాత్రమే తెలుసు ఏమో! నాకు వేట కూడా తెలుసు. మేము వేటాడటం మొదలుపెడితే మీరు తట్టుకోలేరు అని స్పష్టం చేశారు. అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మాట్లాడుతూ స్థానిక సమస్యలైన నీటి సౌలభ్యం, రైల్వే లైన్ తదితర అంశాలపై పెమ్మసాని గారితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ నియోజకవర్గంలో ఒక్కో వ్యక్తికి ఈ వైసీపీ నాయకులు రూ.లక్ష దాకా అప్పు పడ్డారు. మన సొమ్మును దోచుకు వెళ్లి రేపు ఎన్నికల్లో తిరిగి రూ.5 వేలు, రూ.10 వేలు అంటూ ఓట్లు కొనడానికి వస్తారు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దేవాలయాలు, మందిరాలకు వెళ్లి మనస్ఫూర్తిగా దండం పెట్టుకునే మనలాంటి భక్తులకు బదులు హుండీలో చేయి పెట్టే దొంగ, దోపిడి నాయకులు మన ప్రాంతంలో ఉన్నారు. 31 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గాన్ని మా కుటుంబం నమ్ముకుని ఉంది. రాజధాని నిర్మాణానికి అడ్డుపడ్డ కరకట్ట కమలహాసన్ ప్రజలను మోసం చేశారు అని ఆరోపించారు. అవినీతి సొమ్ముతో నన్ను నాశనం చేద్దామని ఎన్నో ప్రయత్నాలు చేశారు. మీ దగ్గర అవినీతి సొమ్ము ఉందేమో! నా దగ్గర ప్రజాభిమానం ఉంది. జగన్మోహన్ రెడ్డి అధికారం ఈ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని ఎందుకు అడ్డుకోలేకపోయింది? అది అసమర్థతా? చేతకానితనమా? జగన్మోహన్ రెడ్డి దగ్గర టికెట్ తెచ్చుకోవడం చేతకాని నాయకులు పెదకాకానికి వచ్చి తామున్నామని చెప్పి మాట్లాడటం, ప్రజలను ఇంకా మోసపుచ్చటం సిగ్గుచేటు అన్నారు. అలాంటి నాయకుల మాట వింటే మళ్లీ మోసపోవడానికి సిద్ధపడ్డట్టే. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురాగలిగే సత్తా లేని నాయకులు, శివాలయం రోడ్డుని శివాలయం నిధులతోనూ, దర్గా దగ్గరి రోడ్డును దర్గా నిధులతోనూ నిర్మించే స్థితికి చేరార తీవ్ర స్థాయిలో ఆరోపణ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ విలువైన ఓటును టీడీపీ అభ్యర్థులైన ఎంపీగా పెమ్మసాని, ఎమ్మెల్యే తనకు వేసి గెలిపించాలని సందర్భంగా ఆయన కోరారు.

వెనిగండ్ల గ్రామంలో ప్రధానంగా ఉన్న మంచినీటి సమస్యను ఉన్నది లాం నుంచి లిఫ్ట్ ఇరిగేషన్‌ను తీసుకొని వచ్చి పంట పొలాలకు నీరు అందించాలి అని ప్రజలు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. మురుగునీరు పోక చాలా ఇబ్బందులు ప్రజలు పడుతున్నారు అని మీము అధికారంలో రాగానే మురుగునీరు పోయేందుకు సీసీ కాల్వలు కట్టిస్తామని హామీ ఇచ్చినారు. వెనిగండ్ల గ్రామంలో పశువులు పెంపకం ఎక్కువగా ఉన్నది అని వాటికీ ఒక్క మినీ పశువుల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి అని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వడ్రానం మార్కండేయ బాబు, ఉగ్గిరాల సీతారామయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు వీరేశ్వ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.

పెమ్మసాని గెలుపు- మాదిగల గెలుపు..

పెదకాకాని మండలంలో పర్యటిస్తున్న గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కి ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ కూచిపూడి సత్యం మాదిగ మాట్లాడుతూ ఏపీలో అనేక పార్టీలు పాలన సాగించినప్పటికీ మాదిగల వర్గీకరణకు కృషి చేసింది టీడీపీనే అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో టీడీపీకి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు మురికిపూడి హృదయరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకురాలు నంబూరి తబిత మాదిగ, ఎమ్మార్పీఎస్ పొన్నూరు నియోజకవర్గ నాయకులు డేగల బాబు మాదిగ, జాతీయ నాయకురాలు ఆలపాటి కరుణా మాదిగ తదితరులు పాల్గొన్నారు.



వెనిగండ్లలో ఓటర్లకు అభివాదం చేస్తున్న పెమ్మసాని, ధూళిపాళ్ల తదితరులు

నేడు టీడీపీలోకి.. మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని

● డిప్యూటీ మేయర్ గౌస్‌తో పాటు అనుచరవర్గంతో చేరిక

● నేడు కార్యకర్తలతో గుంటూరు నుంచి ఉండవల్లికి భారీ ర్యాలీ



నంబూరు సుభాని

గుంటూరు, ఏప్రిల్ 16: మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత నంబూరు సుభాని ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి టీడీపీలోకి చేరుతున్నారు. సుభానితో పాటు ఆయన తనయుడు మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్ అనుచర వర్గంతో బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. 2004 ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నంబూరు సుభాని అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సుభాని తనయుడు షేక్ గౌస్ డిప్యూటీ మేయర్‌గా రెండున్నరేళ్ళు పనిచేశారు. అనంతర పరిణామాల నేపథ్యంలో 2014, 2019 ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. అనంతరం ఆ పార్టీ విధి విధానాలు నచ్చకపోవటంతో కొంత కాలంగా ఆ పార్టీకి దూరంగా ఉంటూ తటస్థంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆయనతో సమావేశమయ్యారు. టీడీపీలోకి రావాలని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. దాంతో టీడీపీలో చేరేందుకు సుభాని సుముఖత వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సుభానితో పాటు తనయుడు షేక్ గౌస్, పలువురు మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలతో టీడీపీలో చేరనున్నారు.

నేడు గుంటూరు నుంచి అనుచరులతో ర్యాలీగా ఉండవల్లికి...

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత లోకేశ్ సమక్షంలో ఆ పార్టీలో చేరేందుకు నంబూరు సుభాని అనుచర వర్గంతో సమాయత్తమయ్యారు. బుధవారం ఉదయం పది గంటలకు బస్టాండ్ సెంటర్ నుంచి ఉండవల్లికి ద్విచక్రవాహనాలు, కార్లతో ర్యాలీగా బయల్దేరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తూర్పు నియోజకవర్గంలో అన్ని డివిజన్‌ల నుంచి నాయకులు, కార్యకర్తలతో పాటు అనచరవర్గాన్ని సమీకరిస్తున్నారు.

రూ.1.68 లక్షల సిగరెట్లు స్వాధీనం



గుంటూరులో విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న అనుమతి లేని సిగరెట్లు

గుంటూరు సిటీ, ఏప్రిల్ 16: గుంటూరు నగరంలోని హౌసింగ్ బో ర్డుకాలనీలో అనుమతులు లేని, నిషేధించబడిన సిగరెట్స్ అమ్ముతు న్నారనే సమాచారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆదేశాల మేరకు మంగళవారం దాడు లు నిర్వహించారు. విజిలెన్సు ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో జరిగి న ఈ దాడుల్లో రూ.1.68లక్షల విలువైన అనుమతులు లేని, నిషేధిత సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. కోవి మాల్యాద్రి వీటిని విక్రయిస్తు న్నట్లు గుర్తించారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు, స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

గురజాలటౌన్, ఏప్రిల్16: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని దైదలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కేతావత్ శ్రీనునాయక్(36) వ్యవసాయ కూలీ పనులతోపాటు విద్యుత్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో పంచాయతీకి సంబంధించిన మోటారు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్‌సరఫరా జరగడంతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయాడు. కుటుంబసభ్యులు గమ నించి అతడ్ని గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

ఉపాధిపనులు చేస్తూ గుండెపోటుతో కూలీ మృతి



కొండూరు కోటయ్య

దుగ్గిరాల, ఏప్రిల్16: ఉపాధిహామీ పనికి వెళ్లి కూలీ మృతిచెందిన ఘటన మండల గ్రామం ఈమ నిలో జరిగింది. మంగళవారం ఉదయం మున్నంగి అడ్డరో డ్డులో పంటకాల్వకు పనులు చేస్తున్నారు. కాల్వతవ్వు తూ కొండూరు కోటయ్య(58) అస్వస్థతకు గురై ఇంటి కి వెళ్లి ఛాతిలో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు చెబుతూనే కుప్పకూలిపోయాడు. తెనాలి వైద్యశాలకు తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు ధ్రువీకరించారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

యడ్లపాడు, ఏప్రిల్ 16: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను పోలీసులు మంగళవాం అదుపులోకి తీసుకున్నారు. మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన కీర్తి రాంబాబు, లింగారావుపాలెం గ్రామానికి చెందిన ఒంటిపులి అంకమ్మరావులు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు సోదాలు నిర్వహించారు. రాంబాబు వద్ద 22 క్వార్టర్ మద్యం సీసాలు, అంకమ్మరావు వద్ద 10 క్వార్టర్ సీసాలను గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే యడ్లపాడు గ్రామానికి చెందిన రాంబాబు వద్ద 250 క్వార్టర్ సీసాలు దొరకగా వైసీపీ నాయకుల ఒత్తిడితో 22 సీసాలు మాత్రమే దొరికినట్లుగా పోలీసులు కేసు నమోదుచేసినట్లు తెలుస్తోంది. రాంబాబు వైసీపీ సానుభూతి పరుడు కావడంతోపాటు అతని బాబాయి కుమారుడు ఎంపీటీసీ సభ్యుడు కూడా కావడంతో పోలీసులపై వత్తిడి తెచ్చి కేసు తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

88,620 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 68,903 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 88,620 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 64,678 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8000	17000
నెంబరు. 5	8600	15000
273	9500	14000
341	8500	13200
4884	8500	13200
సూపర్ 10	9000	13000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	19000
బ్యాడిగి	8000	14000
దేవనూరు డీలక్స్	8500	13000
తెల్లకాయలు	5000	10500

శబరి ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరులో కరెంట్ బుకింగ్

● వెయిటింగ్ లిస్టు టిక్కెట్లన్నీ దాదాపుగా క్లియర్

● గతంలో తిరుపతి ఛార్ట్ తర్వాత బుకింగ్‌కు నోఛాన్స్

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): నిత్యం త్రివేండ్రం సెంట్రల్ - సికింద్రాబా ద్ మధ్యన ప్రయాణిస్తున్న నెంబరు.17229 శబరి ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరులో కరెంట్ బుకింగ్ సౌకర్యాన్ని సదరన్ రైల్వే కల్పించింది. ఈ రైలుకు ఇప్పటివరకు తిరుపతి చివరి ఛార్టింగ్ స్టేషన్‌గా ఉన్నది. దీని వలన గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండలో ఖాళీలు వస్తున్నప్పటికీ బుకింగ్ చేసుకోలేని పరిస్థితి నెలకొన్నది. ఈ విషయాన్ని గత కొంతకాలంగా జెడ్ఆర్‌యూసీసీ, డీఆర్‌యూసీసీ సభ్యులు రైల్వేకి నివేదిస్తున్నా ఆలకించడం లేదు. ఎట్టకేలకు సదరన్ రైల్వే స్పందించి గుంటూరులో మంగళవారం నుంచి కరెంట్ బుకింగ్ సదుపాయాన్ని ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని వలన తిరుపతి ఫైనల్ ఛార్టింగ్ అయిపోయిన తర్వాత వెయిటింగ్ లిస్టు టిక్కెట్‌లు క్లియర్ అయిపోయి ఖాళీలు ఉంటే అవి కరెంట్ బుకింగ్‌కు అందుబాటులోకి వస్తాయి. వాటిని మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు గుంటూరులో బుకింగ్ చేసుకొనే సదుపాయం ఇకపై ప్రయాణీకులకు ఉంటుంది. ఈ కారణంగా అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లే వారికి కరెంట్ బుకింగ్‌లో ఖాళీలుంటే వాటిని రిజర్వు చేసుకొనే అవకాశం ఉంటుంది.

కాగా చెన్నై - శ్రీ మాతా వైష్ణోదేవి కాత్రా అండమాన్ ఎక్స్‌ప్రెస్‌కి ఇప్పటివరకు న్యూగుంటూరు రైల్వేస్టేషన్‌లో రిమోట్ లొకేషన్ కోటా లేదు. దీని వలన స్లీపర్ క్లాస్ టిక్కెట్ బుకింగ్ చేసుకొన్న తొలి టిక్కెట్ నుంచే ఆర్ఎల్ డబ్ల్యూఎల్-1 నుంచి ప్రారంభమౌతుంది. ఒంగోలు నుంచి రిమోట్ లొకేషన్ ఉన్నా అక్కడ నుంచి బుకింగ్ చేసుకోవడానికి బెర్తులు లేవు. దీంతో ఇక్కడినుంచి న్యూఢిల్లీ, కాత్రా వెళ్లే వారు చెన్నై సెంట్రల్ నుంచి బుకింగ్ చేసుకొని బోర్డింగ్ న్యూగుంటూరు పెట్టుకొనేవారు. దీని వలన ప్రయాణీకులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని కూడా జెడ్ఆర్‌యూసీసీ మాజీ సభ్యుడు ఉప్పులూరి శశిధర్‌చౌదరి రైల్వేబోర్డుకు నివేదించారు. దీనిపై స్పందించిన బోర్డు ఆగస్టు నెల రెండో వారం నుంచి ఈ రైలుకు చెన్నై సెంట్రల్ నుంచి న్యూగుంటూరు వరకు జనరల్ కోటా పెట్టారు. దీని వలన స్లీపర్‌క్లాస్ బెర్తులు 95 వరకు అందుబాటులోకి వచ్చాయి. అలానే థర్డ్ ఏసీ బెర్తులు 60 అందుబాటులోకి వచ్చాయి. ఈ సదుపాయం వలన ప్రయాణీకులకు ఆర్థికంగా నష్టం తగ్గుతుంది.

ట్రాక్టరు బోల్తా.. మహిళ మృతి



కృపావతి మృతదేహం

ముప్పాళ్ళ, ఏప్రిల్ 16: కూలీలను తీసుకొని పొలం పనులకు వెళుతున్న ట్రాక్టరు బోల్తా పడిన ప్రమాదంలో ఓ మహిళా కూలీ మృతిచెందగా నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తురకపాలెం గ్రామానికి చెందిన నాగోతు హృదయరాజు తన పొలంలో పనిచేయించేందుకు ముప్పాళ్ళ శివారు, కొంకావారిపాలెం గ్రామానికి చెందిన నలుగురు మహిళలను తన ట్రాక్టర్ ఇంజనుపై కూర్చొబెట్టుకొని తీసుకువెళుతున్నాడు. తురకపాలెం గ్రామ పొలిమేర సమీపంలోకి రాగా బ్రేక్ సరిగా పడకపోవడంతో ట్రాక్టరు రోడ్డుపక్కన కాల్వలోకి బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టరు నడుపుతున్న రైతు హృదయరాజుతో సహా మహిళాకూలీలకు గాయాలయ్యాయి. వారిని వెంటనే నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన శిరిగిరి కృపావతి (27) మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతురాలు కృపావతి కుటుంబానికి న్యాయం చేయాలంటూ కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్తులు ముప్పాళ్ళ పోలీసుసేషన్ ముందు రోడ్డుపై ధర్నా చేశారు. ఎస్ఐ హజరత్తయ్య ఇరువర్గాలతో మాట్లాడి సమస్య పరిష్కరించడంతో వారు ధర్నా విరమించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.04 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	132, 141, 152
చికెన్ విత్ స్కిన్	252.00
చికెన్ స్కిన్ లెస్	262.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

సీటిప్పిస్తానని కోట్లు కాజేశారు

● చిలకలూరిపేటలో మద్యం షాపులు నడిపిన ఏకైక మంత్రి రజనినే
● టీడీపీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు మల్లెల రాజేష్‌నాయుడు


విలేకరులతో మాట్లాడుతున్న మల్లెల రాజేశ్‌నాయుడు, గల్లా మాధవి

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): మంత్రి విడదల రజని తనకు సీటు ఇప్పిస్తానని కోట్లాది రూపాయల తీసుకున్నమాట వాస్తవం కాదా అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు మల్లెల రాజేష్ నాయుడు ప్రశ్నించారు. గుంటూరు శ్రీనివాసరావుపేటలోని పశ్చిమ కార్యాలయంలో టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి అభ్యర్థి గల్లా మాధవితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేటలో మద్యం దుకాణాలు నడిపిన ఏకైక మంత్రిగా విడదల రజని చరిత్రలో నిలిచిపోతుందన్నారు. జగనన్న కాలనీ భూముల కొనుగోలులో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారా లేదా? 227 ఎకరాల గ్రానైట్ జగన్ మోహన్‌రెడ్డి అనుచరులకు రజిని ఇప్పించిన మాట వాస్తవం కాదా? సొంత ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వ అధికారులను పిలిచి డబ్బులు వసూలు చేసిన మాట నిజం కాదా? చిలకలూరిపేటలో ఆర్యవైశ్య వ్యాపారులను బెదిరించి కోట్లాది రూపాయల వసూళ్లు చేసినది వాస్తవం కాదా? అంటూ మంత్రి రజనీపై రాజేశ్ నాయుడు విరుచుకుపడ్డారు. గత ఎన్నికల సమయంలో పరుల సహాయంతో డబ్బులు తీసుకొని, గెలిచిన తర్వాత నేడు మంత్రి పదవి ద్వారా కోట్లాది రూపాయల భూములు, డబ్బు, బంగారం ఎక్కడినుంచి వచ్చాయో ప్రజలకు చెప్పే దమ్ము ధైర్యం ఉందా అంటూ విడదలను ప్రశ్నించారు. చిలకలూరిపేటలో బీసీ భవన్, కాపు భవన్ పేరుచెప్పి ఇంత వరకు వాటి పనులు ఏవీ ఒక్క అడుగు కూడా ముందుకు వేయని పరిస్థితి నెలకొందన్నారు. వైసీపీలో తనకు అన్యాయం జరగటం వల్లే పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. రజనీ ఆగడాలు భరించలేకే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నాకు ఎమ్మెల్సీ ఇస్తానని హామీ ఇచ్చినా కూడా తాను వైసీపీ నుంచి బయటకు వచ్చానన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వ్యాపారులు, బిల్డర్లు మార్వాడీలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ప్రతి ఓటరు టీడీపీ అభ్యర్థి గల్లా మాధవిని గెలిపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమన్నారు.

కూటమి గెలుపే రాష్ట్ర అభ్యున్నతికి మార్గం

● తూర్పు నియోజకవర్గ అభ్యర్థి మొహమ్మద్ నసీర్


ప్రజా దీవెన పాదయాత్రలో నసీర్ తదితరులు

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): కూటమి గెలుపే రాష్ట్ర అభ్యున్నతికి మార్గం అని టీడీపీ తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. ఆయన చేపట్టిన ప్రజాదీవెన పాదయాత్ర 5వ రోజు కొన సాగింది. 56వ డివిజన్లో ఉన్న టీ స్టాల్ దగ్గర టీ టైం విత్ నసీర్ కార్యక్రమంలో మంగళవారం ఉదయం ఆయన ప్రజలను పలకరించారు. అనంతరం అంబేద్కర్ నగర్, ఆబర్లపేట, బసవతారక రామనగర్, మంగళదాస్‌నగర్, రాజగోపాల్ నగర్ లో ప్రచారం నిర్వహించారు. నసీర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి కూటమి అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థి అయిన పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల సురేష్, చట్టు కనకరావు, వేల్పూరి కిరణ్, పల్లె పోగు రమేష్, ఖాసీం బాబు, జనసేన వీర మహిళ అధ్యక్షురాలు పాకనాటి రమాదేవి, యువరాజు, నాగళ్ళ సుజాత, చాట్ల విజయబాబు, నందూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొల్లా శ్రీనివాసరావు, నల్లపనేని విజయలక్ష్మి, దేవరకొండ శ్రీనివా సరావు, కంపా ముత్తారావు, గడ్డంరోశయ్య, దుర్గారావు, యంపరాల శ్రీనివాస రావు, మేకల సామ్రాజ్యం, హరిసుందరి, తాతినేని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్లాట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఈవో

గుంటూరు(విద్య), ఏప్రిల్ 16 : 'సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్' ప్రోగ్రామ్ (స్లాట్)లో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఏపీఎస్‌సీఈఆర్‌టి), ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ (ఇఐ)ల సంయుక్తంగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుంచి ఎంపిక చేసిన 129 పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న 3460 మంది విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్, గణితం పాఠ్యాంశాలలో ఎంపిక చేసిన ఏవైనా రెండు పాఠ్యాంశాలలో స్టేట్ లెవెల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ తెలిపారు. రూరల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకిరెడ్డిపాలెంలో పరీక్ష నిర్వహిస్తున్న తీరును వారు పరిశీలించారు. డీసీబీ సెక్రెటరీ లలిత ప్రసాద్ నంబూరులోని గర్ల్స్ హైస్కూల్‌ను, సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మి చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఏపీసీ విజయలక్ష్మి, ఉర్దూ డీఐ ఎండీ ఖాసిం, ఏఎంవో ప్రసాద్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని రాబియా బస్రి, సీఆర్పీ తదితరులు పాల్గొన్నారు

టీసీలతోనే అడ్మిషన్లు నిర్వహించాలి

● ఏపీపీఎస్ఏ నాయకుల విజ్ఞప్తి

గుంటూరు(విద్య), ఏప్రిల్ 16 : అన్ని పాఠశాలల్లో టీసీలతోనే అడ్మిషన్లు జరగాలని ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎస్ఏ) రాష్ట్ర, జిల్లా నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం డీఈవో శైలజకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర కో చైర్మన్ మేకల రవీంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన విద్యార్థులే బడ్జెట్ (ప్రైవేట్) పాఠశాలలోనే ఎక్కువగా చదువుతున్నారని, ప్రతి సంవత్సరం ఇతర ప్రదేశాలకు వలసలు వెళ్ళడం గానీ, 20 శాతం వరకు ఇతర స్కూళ్లకు మారటం గాని జరుగుతుందన్నారు. బడ్జెట్ స్కూళ్ళలో ప్రతి సంవత్సరం ఫీజుల బకాయిలు అధిక శాతంలో ఉంటున్నాయని, బదిలీ సర్టిఫికెట్ (టీసీ) లేకుండా ప్రవేశం అంటే ఏ విద్యార్థి కూడా బకాయిలు చెల్లించరని, దీనివల్ల తమ స్కూల్స్‌కు ఆర్థిక ఇబ్బందులు వస్తాయన్నారు. వెంటనే ఉత్తర్వులు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్రా రాజేష్, మల్లికార్జునరావు, శ్రీనాథ్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త వీరేశలింగం

గుంటూరు, ఏప్రిల్ 16 : కుల, మత, వర్ణ, వర్గ విభేదాలు లేని ఆదర్శ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం అని ప్రముఖ నాటక రచయిత, దర్శకుడు కావూరి సత్యనారాయణ అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మంగళవారం వీరేశలింగం జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సాహితీవేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు, చంద్రయ్య, మొగిలి, మల్లేశ్వరరావు తదితరులున్నారు.

వైసీపీ పాలనలో బీసీలకు తీరని ద్రోహం

● పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి


పూలే, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న గల్లా మాధవి, రవీంద్ర తదితరులు

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీలకు తీరని ద్రోహం చేశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి ఆగ్రహం వ్యక్తం చేసారు. 33వ డివిజన్‌లోని దేవాపురంలో జరిగిన జయహో బీసీ ముగింపు సభలో గల్లా మాధవి, జోన్-5 ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర, పెమ్మసాని రవి, నిమ్మల శేషయ్య, తాళ్ల వెంకటేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో బీసీలకు సీఎం జగన్ చేసిన మేలేంటో చెప్పాలని డిమాండు చేశారు. రిజర్వేషన్లలో కూడా కోత విధించారని ఆరోపించారు. సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించి బీసీల నోట్లో వైసీపీ ప్రభుత్వం మట్టి కొట్టిందని మండిపడ్డారు. బీసీల సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటుచేశారని, అదే కోవలో చంద్రబాబు అనేక పథకాలు, పదవులతో గౌరవం కల్పించారన్నారు. బీసీలకు తగిన న్యాయం దక్కాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉప్పుటూరి పేరయ్య, అడక శ్రీనివాస్, ఈశ్వర్, కన్నా రజిని, ఆళ్ల హరి, పోపూరి నరేంద్ర, చంద్రగిరి బాబు, చింతకాయల శివ, అలివేలమ్మ, వినోద్,గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ కీలకం

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ చాలా కీలకమైనదని, రాజకీయాలలో న్యాయ వ్యవస్థ వెన్నెముక వంటిదని గల్లా మాధవి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో టీడీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు చుక్కపల్లి రమేశ్ అధ్యక్షతన జరిగిన న్యాయవాద మిత్రుల ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ నాయకుల పరిరక్షణకు న్యాయవాదుల సహకారం మరువలేనిది, న్యాయవాదుల సహకారం లేకుండా ఎన్నికల్లో ముందుకెళ్లడం ఏమాత్రం సాధ్యపడదని చెప్పారు. న్యాయవాదులు ఎన్నికల కీలక సమయాలలో తమకు అండగా ఉండి అన్ని విషయాలలో సహకారం అందిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు జూపూడి రంగరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, దొడ్డాల కోటేశ్వరరావు, బీజేపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు గూడూరి రాంబాబు, రాజీవ్ ఆనంద్, పశ్చిమ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు కట్టా కాళిదాస్, వలివేటి లక్ష్మీనారాయణ, జనసేన అధికార ప్రతినిధి కన్నా రజని తదితరులు పాల్గొన్నారు.

65 తాగునీటి చెరువులకు సాగర్ జలాలు : కలెక్టర్

గుంటూరు సిటీ, ఏప్రిల్ 16: జిల్లాలో కృష్ణా వెస్ట్రన్ డెల్టా కెనాల్ పరిధిలోని 31, నాగార్జున సాగర్ కుడి కెనాల్ పరిధిలోని 34 తాగునీటి చెరువులను ఇప్పటికే నీటితో నింపటం జరిగిందని కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి వెల్లడించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి చెరువులను ప్రణాళిక ప్రకారం నింపే ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డికి తెలిపారు. మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుంచి జవహర్‌రెడ్డి తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం పనుల, విద్యుత్ సరఫరాపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో, ప్రత్తిపాడు మండల పరిధిలోని తాగునీటి చెరువులను రెండు రోజుల్లో నింపటం జరుగుతుందన్నారు. గుంటూరు ఛానల్‌కు రెండు రోజుల్లో తాగునీరు సరఫరా అయ్యే అవకాశం ఉందని వివరించారు.

అతిథి గృహాలను పరిశీలించిన కలెక్టర్

గుంటూరు కలెక్టరేట్ రోడ్డులోని రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలోని గదులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు ఎన్నికల సంఘం నియమించిన అబ్జర్వర్లకు వసతి కల్పించేందుకు ఆర్ అండ్ బీ అతిథి గృహంలోని గదుల్లో పూర్తి వసతులు కల్పించి సిద్ధంగా ఉంచాలని నోడల్ అధికారి, జిల్లా అటవీశాఖ అధికారి మహబూబ్ బాషాకు సూచించారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి కోమలి పద్మ, ఆర్ అండ్ బీ ఈఈ సమర్పణ రావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చట్టసభల్లో ఓబీసీల రిజర్వేషన్ అమలు చేయాలి

● మండల్ సేన అధ్యక్షుడు 'ఆలా' డిమాండ్

గుంటూరు, ఏప్రిల్ 16: చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఉన్నట్లే జనాభా దామాషా ప్రకారం ఓబీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రముఖ వైద్యులు, బీపీ మండల్ సేన అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం బ్రాడీపేటలోని ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వచ్చే నెలలో జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లో పార్టీలకు అతీతంగా బీపీ మండల్ సేన తరపున వారికి పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న, ప్రగడ కోటయ్య, చాకలి ఐలమ్మ వంటి బీసీ నేతల విగ్రహాలను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు దాసరి శివకుమార్, వుగ్గం సాంబశివరావు, తాటికొండ నరసింహారావు, కుక్కల రాం ప్రసాద్, సాదం సత్యనారాయణ, దాసరి తిరుపతిరావు, తుమ్మేటి కృష్ణ, డీ కళ్యాణ్ తదితరులు పాలల్గొన్నారు.

మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి వితరణ

గుంటూరు, ఏప్రిల్ 16 : విధి నిర్వహణలో మృతి చెందిన కానిస్టేబుల్ ఎం.శ్రీనివాసరావు కుటుంబసభ్యులకు ఎస్పీ చేతుల మీదుగా రూ. లక్ష చేయూత చెక్, పోలీస్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి ఫ్లాగ్ ఫండ్ రూ.50 వేలు, విడోఫండ్ రూ.25 వేలు మొత్తం రూ.లక్షా75 వేల చెక్కులు మర ణించిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు సతీమణి బాలనాగమ్మ, కు టుంబ సభ్యులకు అందించారు. గుంటూరు జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు హెడ్ క్వార్టర్‌లో పనిచేస్తున్న ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ మాట శ్రీనివాసరావు (1999 బ్యాచ్) గుండెపోటుతో ఫిబ్రవరి 9న మరణించారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ డిపార్టుమెంట్ పరంగా ఏ అవసరం వచ్చినా నేరుగా సంప్రదించాలని, కుటుంబసభ్యులకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

సీనియర్ న్యాయవాది పీఎస్ ప్రసాద్ మృతి


పీఎస్ ప్రసాదు(ఫైల్)

గుంటూరు(లీగల్), ఏప్రిల్ 16 : గుంటూరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది పీఎస్ ప్రసాద్ (72) గుండెపోటుతో మృతి చెందారు. ఇంటి వద్ద మంగళవారం ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం ఆయన మృతి చెందారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ప్రసాద్ మృతికి పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కన్నా ఫ్రెండ్స్ సర్కిల్ అధ్యక్షుడు, రమా పెయింట్స్ అధినేత జి.కన్నా, మాజీ సర్పంచ్ సాంబిరెడ్డి, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ సాంబశివరావు, మేజర్ ఆళ్ళ రాఘవరావు, సహకార బాంక్ విశ్రాంత మేనేజర్లు గురవారెడ్డి, బొట్టు ప్రసాద్, గుంటక శ్రీనివాసరెడ్డి, ఆదినారాయణ, బాబురావు, పుల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి, నాగిరెడ్డి, కొండారెడ్డి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు

గుంటూరు(కార్పొరేషన్): నామినేషన్ల స్వీకరణకు జీఎంసీ ప్రధాన కార్యాలయంలో తగిన ఏర్పాట్లు చేశామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి కమిషనర్ చాంబర్‌లో, పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి సిటి ప్లానర్ చాంబర్‌లో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు తీసుకుంటారని తెలిపారు. 25వ తేదీ వరకు అందిన నామినేషన్లను ఎన్నికల కమిషన్ నిర్దేశిత షెడ్యూల్ మేరకు 26వ తేదీ పరిశీలన చేస్తామని, 29వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అని తెలిపారు.

క్రిమినల్ కేసుల వివరాలు తెలియ పరచాలి

అభ్యర్థుల్లో ఎవరిపైన అయినా క్రిమినల్ కేసులు నమోదై ఉంటే వారు తగిన వివరాలతో న్యూస్ పేపర్, టీవీలలో 3 దఫాలుగా ప్రకటనలు ఇవ్వాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, పశ్చిమ నియోజకవర్గ ఆర్ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నామినేషన్‌కి ఒక్కరోజు ముందు అభ్యర్థి తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలని తెలిపారు. నామినేషన్ వేసిన రోజు నుంచే ఖర్చులు లెక్క వేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఏఆర్ఓ సునీల్, ఏఈఆర్ఓ ప్రదీప్ కుమార్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ పద్మ, కె.దివాకర్‌రెడ్డి, డి.జానిబాబు (వైసీపీ), వాసు (బీ ఎస్పీ), డి.బాలస్వామి, (కాంగ్రెస్) ఖాసిం షాహిద్ (సీపీఎం) పాల్గొన్నారు.

మద్యం ప్రభావం ఓటర్లపై పడకూడదు

● ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శ్రీనివాసులు

గుంటూరు(కార్పొరేషన్), ఏప్రిల్ 16 : మద్యం ప్రభావం ఓటర్లపై పడకూడదని ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు. మద్య రహిత ఎన్నికల కోసం ఎస్ఈబీ అధికారులను సన్నద్ధ పరచడంలో భాగంగా మంగళవారం ఆయన డీఎస్ఈవో కార్యాలయంలో జిల్లా ఎస్ఈబీ అధికారులతో సమావేశం నిర్వహించారు. అక్రమ మద్యం నిల్వలు ఉన్న గోడౌన్లు, అక్రమ మద్యం సరఫరా కేసుల్లో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పని చేసే సిబ్బంది ప్రమేయం ఉంటే, వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ కల్లు అమ్మకాలపై నిఘా పెట్టి, నిబంధనలకు వ్యతిరేకంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిత్యం వాహనాల తనిఖీలు చేస్తూ పొరుగు రాష్ట్రాల నుంచి ఎటువంటి అక్రమ మద్యం రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో డీఎస్ఈవో ఎం.వేంకటేశ్వరరావు, అదనపు ఎస్పీ, ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రంగారెడ్డి, కృష్ణ కిశోర్‌రెడ్డి, హెడ్ క్వార్టర్స్ ప్రభాకర్, గుంటూరు-1 విజయ్ కుమార్, గుంటూరు-2 లత, ప్రత్తిపాడు- మాధవి, మంగళగిరి-ప్రసన్న లక్ష్మీ, తెనాలి-చలం, పొన్నూరు-సుకన్య, ప్రభుదాసు, ఇంటిలిజెన్స్ శకుంతల దేవి, టెక్నికల్ వింగ్ మౌనిక పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన నూర్‌బాషా సంఘ నాయకులు

గుంటూరు, ఏప్రిల్ 16: గుంటూరు 29వ డివిజన్ హౌసింగ్ బోర్డుకు చెందిన షేక్ బాలీషా నివాసంలో మంగళవారం ఉదయం జరిగిన ఆత్మీయ సమావేశానికి మంత్రి విడదల రజని హాజరయ్యారు. నగరానికి చెందిన పలువురు నూర్‌బాషా సంఘం నాయకులు మంత్రి సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు పలువురు పార్టీ నాయకులున్నారు. వైసీపీలో చేరిన వారిలో వెంకటప్పయ్య కాలనీకి చెందిన షేక్ మౌలాలి, షేక్ హుస్సేన్, గుజ్జనగుండ్లకు చెందిన షేక్ శ్రీను, రహీవమ్, కరిముల్లా, షేక్ మాబు సుభాని తదితరులున్నారు.

ప్రజాస్వామ్య బలోపేతంలో యువతే కీలక భూమిక

గుంటూరు(విద్య), ఏప్రిల్ 16 : దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తు యువతపైనే ఉందని, ఎన్నికలలో యువత విజ్ఞతతో అధిక సంఖ్యలో ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ జిల్లా కన్వీనర్ టి.బాలాజీ శ్రీనివాస్ అన్నారు. స్థానిక అమరావతి రోడ్డు హిందూ ఫార్మసీ కళాశాలలో మంగళవారం లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులలో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలు, ప్రాధాన్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, లెట్స్ ఓట్ సభ్యులు వేమూరి సోమయాజులు, మేడూరి రాజేంద్రప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ కె.రవికుమార్, ఓఎస్‌డీ పి.సీతారామయ్య, ఫార్మసీ ప్రాక్టీస్ హెచ్ఓడి హేమ కుమారి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం.. చూతము రారండి

● శ్రీరామ నవమికి ముస్తాబైన రామాలయాలు


కొరిటెపాడు గాంధీబొమ్మ సెంటరులో కోదండ రామాలయానికి విద్యుత్ దీపాల అలంకరణ

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 16: శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుని నగరంలోని రామాలయాలు, అంజనేయస్వామి అలయాల వద్ద సీతారామ కల్యాణం మహోత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు మస్తాబు చేశారు. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో పలు దేవాలయాల వద్ద పండుగ శోభ సంతరించుకున్నాయి, స్వామి కల్యాణాన్ని వీక్షించడానికి వచ్చే భక్తుల కోసం ఆలయాల వద్ద బారికేడ్లు, ఇతర ఏర్పాట్లను చేశారు. శ్రీరామనవమి పురస్కరించుకుని స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 10 గంటలకు శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం, అనంతరం బ్రహ్మశ్రీ నోరి నారాయణ మూర్తి శ్రీ రామ పట్టాభిషేకంపై ప్రవచనం చేస్తారని ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య తెలిపారు.

నేడు నగరంలో శ్రీరామ నవమి శోభాయాత్ర

శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని బుధవారం నగరంలో శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వహిస్తున్నట్టు శ్రీరామ ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు కారంశెట్టి లోకేష్ తెలిపారు. స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతున్న యాత్రను హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్ ప్రారంభిస్తారని వివరించారు. యాత్రలో ప్రజలు, రామ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైభవంగా ప్రారంభమైన శ్రీరామనవమి మహోత్సవాలు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 17: స్థానిక కొరిటెపాడు, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురారోపణ, స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక జలాలతో విశేష స్నాపన, అలంకార పూజ కార్యక్రమాలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ కొమ్మినేని శివ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కిలారి ఆదినారాయణ, కార్యదర్శి కొమ్మినేని ప్రసాద్, సభ్యులు కే.కోటేశ్వరరావు, కే.నాగేశ్వరరావు, శ్రీనివాస్, కిలారి రత్తయ్య, సీతారామయ్య తదితరులు పర్యవేక్షించారు.

చంద్రబాబు నాయుడుది ప్రాణం కాదా?

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి


సమావేశంలో మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి) : సీఎం జగన్ రెడ్డి ఒక్కడిదే ప్రాణమా? చంద్రబాబుది ప్రాణం కాదా? ఆయన ప్రాణాలకు రక్షణ ఉండదా అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు మండిపడ్డారు. జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భద్రతా దళాల రక్షణలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడుపై అనేకసార్లు రాళ్ళ దాడి జరిగితే వారిపై ఐపీసీ సెక్షన్ 307 కింద కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. చేయించుకున్న రాయి దాడిని సాకుగా చూపించి జగన్‌రెడ్డికి ఎన్ఎస్‌జీ రక్షణ కావాలని వైసీపీ నాయకులు కేంద్రాన్ని అభ్యర్థించటం సిగ్గుచేటన్నారు. వెంకటపాలెం, నందిగామ, యర్రగొండపాలెంలో జరిగిన రాళ్ళ దాడుల్లో చంద్రబాబుకి రక్షణగా ఉన్న సీఎస్ఓ, ఎన్ఎస్‌జీ గార్డుకు తల పగిలి కుట్లు పడినా సెక్షన్ 307 ఎందుకు వేయలేదో పోలీసు అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి తాత రాజారెడ్డిని పులివెందుల నడిరోడ్డులో ఎందుకు చంపారో, హైదరాబాద్ సచివాలయంలో తండ్రి రాజశేఖరరెడ్డిపై కాల్పులు ఎందుకు జరిగాయో, బాబాయి వివేకానందరెడ్డిని తమ్ముడు అవినాష్‌రెడ్డితో ఎందుకు చంపించాడో, వీటన్నింటిపై వైసీపీ నేతలు చర్చకు సిద్ధమేనా అని కనపర్తి సవాల్ విసిరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అడకా శ్రీనివాసరావు, కార్పొరేటర్ పోతురాజు సమతా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటేస్తే విధ్వంసానికి ఓటేసినట్లే

● టీడీపీ నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్


దేగల ప్రభాకర్

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదని, వైసీపీకి ఓటు వేస్తే విధ్వంసానికి ఓటు వేసినట్లేనని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ అన్నారు. పార్టీ నగర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సంక్షేమం ముసుగులో జగన్ రాష్ట్రాన్ని దోచేశాడని, రాష్ట్రానికి పరిశ్రమలు, ఉద్యోగాలు లేవని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు కేంద్రంగా రాష్ట్రాన్ని జగన్ మార్చేశాడన్నారు. రాబోయే తరాలను తాకట్టుపెట్టే అధికారం జగన్‌కు ఎవరిచ్చారని, ఈ అప్పులు ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని ఆరోపించారు. ప్రజలను ఇంకా మోసం చేయాలని జగన్‌రెడ్డి చేసే సానుభూతి ప్రయత్నాలను, నమ్మే పరిస్థితి లేదన్నారు. 2019 ఎన్నికల సమయంలో కోడికత్తి డ్రామాలు ఆడిన జగన్ సానుభూతి పొందాడన్నారు. జగన్ మళ్లీ సానుభూతి కోసం డ్రామాలు వేస్తున్నాడని ఎన్ని చేసినా ప్రజలు అతణ్ణి నమ్మరని, కూటమి భారీ విజయాన్ని కైవసం చేసుకుని అధికారంలోకి రాబోతోందని, చంద్రబాబు సీఎం కావడం ఖాయమన్నారు.

ప్రజల దృష్టి మరల్చడానికే జగన్‌రెడ్డి రాయి డ్రామాలు : కంచర్ల

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమిదే విజయం అని వస్తున్న వార్తల నేపథ్యంలో ప్రజల దృష్టి మరల్చడానికి జగన్మోహన్‌రెడ్డి రాయి డ్రామా మొదలుపెట్టాడని టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు జగన్మోహన్‌రెడ్డి కంటక పాలన నుంచి విముక్తి కావడానికి సిద్ధమయ్యారని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం అనుభవించే రోజు నెల రోజులలో జరగబోతోందన్నారు. బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్యను పక్క మార్గం పట్టించడానికి ఇప్పటికీ ప్రయత్నిస్తున్న జగన్ మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సహిస్తున్న అరాచక శక్తులన్నీ నెల రోజుల తర్వాత ఈ రాష్ట్రం నుంచి కనుమరుగుకాక తప్పదని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు.

టీడీపీ కూటమి గెలవడం చారిత్రక అవసరం

● తాడిశెట్టి సమక్షంలో టీడీపీలో చేరిన 50 వైసీపీ కుటుంబాలు


తాడిశెట్టి మురళీ సమక్షంలో టీడీపీలో చేరిన కార్యకర్తలు

గుంటూరు, ఏప్రిల్ 16: ఐదేళ్ళుగా జగన్ ప్రభుత్వంతో అన్ని విధాలా అన్యాయానికి గురైన 5 కోట్ల ఆంధ్రుల కోసం టీడీపీ కూటమి గెలవడం అనేది చారిత్రక అవసరమని రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాడిశెట్టి మురళి మోహన్ స్పష్టం చేశారు. నల్లపాడు శ్రీనివాస కాలనీ (కాలువ దగ్గర) నల్లపాటి విజయరాజు, నల్లపాటి స్వామి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 50 కుటుంబాలు పట్టాభిపురంలోని కార్యాలయంలో తాడిశెట్టి మురళి మోహన్ సమక్షంలో మంగళవారం టీడీపీలోకి చేరారు. వారికి కండువాలు కప్పి ఆయన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన అనంతరం మురళి మోహన్ మాట్లాడుతూ అవినీతి, అరాచకాల పునాదులపై ఆవిర్భవించిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసరావు, ఓర్సు ఏడుకొండలు, ఏ సాంబిరెడ్డి, బండారు శివలీల, ఓర్సు కొండలు, తిరుపతి ఏడుకొండలు, శివమ్మ, మేడా సాంబయ్య, దేవళ్ల వీరమ్మ, తిరుమల శివమణి కంత, చిన్నమ్మ, జయలక్ష్మి, వెంకటమ్మ, సుజాత పాల్గొన్నారు.

ఇచ్చట ఓట్లు అమ్మబడవు

● బహుజన మహాసభ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం


ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బహుజన మహాసభ నాయకులు, కాలనీ వాసులు

గుంటూరు, ఏప్రిల్ 16: ఇచ్చట ఓట్లు అమ్మబడవు.. మాకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్‌సింగ్ ఆధ్వర్యంలో కాకుమాను వారి తోట ఐదవ లైన్ యానాది కాలనీలో మంగళవారం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. రిటైర్డ్ సిజిఎం కె.భాస్కర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి అందరికీ ఓటు హక్కు కల్పిస్తే దాన్ని అంగట్లో సరుకు లాగా కొనకూడదని, అమ్మకూడదని హితవు పలికారు. భగత్‌సింగ్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీ రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్ముడుపోకుండా సరైన అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏలూరు సదాశివరావు, న్యాయవాది పలుకూరి ప్రసాదరావు, ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ జేఏసీ నాయుడు షేక్ కలీం, షేక్ ఖాజావలి, బహుజన ప్రజా చైతన్య వేదిక అధ్యక్షులు దొంత సురేష్, న్యాయవాది రాయిపూడి మణికుమార్, న్యాయవాది వెంకటేశ్వరరావు, అంబేద్కర్ లిటరేచర్ ఫౌండేషన్ నాయకులు భక్తుల విల్సన్, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అన్ని పార్టీలకు ఒకేలా అమలు చేయాలి

● మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ, మన్నవ ఫిర్యాదులపై కలెక్టర్ ఉత్తర్వులు

గుంటూరు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎన్నికల కోడ్‌ని నిస్పక్షపాతంగా అమలు చేయాలని కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. ఏ ఒక్క పార్టీ విషయంలో పక్షపాతం ప్రదర్శించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. గత నెలలో ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత కొంతమంది అధికారులు అధికార వైసీపీకి ఒకలా, ప్రతిపక్షాల విషయంలో మరోలా వ్యవహరించడంతో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు జిల్లా కలెక్టర్‌ని కలిసి ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి చెందిన బ్యానర్లు, పోస్టర్లు, కటౌట్లు చాలా చోట్ల తొలగించలేదన్నారు. అలానే ప్రార్థనాలయాల్లో ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

దిక్సూచి
DIKSUCHI

మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్



హైదరాబాద్‌లోని దక్కన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్(డీఎస్ఎం-ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాల)- మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. దీనికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. వీటిలో 42 సీట్లను ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా, మిగిలిన 18 సీట్లను మేనేజ్‌మెంట్ కోటా కింద భర్తీ చేస్తారు. ఎంట్రెన్స్ టెస్ట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. దరఖాస్తుతో పాటు పదోతరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల పత్రాలను జతచేయాలి.

ప్రోగ్రామ్ వివరాలు: కోర్సులో భాగంగా క్లాస్ రూమ్ లెక్చర్స్, ఆన్‌లైన్ లెక్చర్స్, గెస్ట్ లెక్చర్స్, హాస్పిటల్ విజిట్స్, ప్రాజెక్ట్ వర్క్‌లు, ఇంటర్న్‌షిప్, డిజర్టేషన్ వర్క్, ఇతర రాష్ట్రాల్లోని హాస్పిటల్స్‌కు స్టడీ టూర్స్ ఉంటాయి. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది. సమ్మర్ ఇంటర్న్‌షిప్ వ్యవధి ఎనిమిది వారాలు ఉంటుంది. ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేయకుండా రెండో ఏడాది కోర్సులోకి అనుమతించరు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. చివరి సంవత్సర పరీక్షలు రాసి ఫలితాల కోసం చూస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. డాక్టర్స్, పారా మెడికల్ ప్రొఫెషనల్స్‌కు ప్రాధాన్యం ఉంటుంది.

ఎంట్రెన్స్ టెస్ట్: పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ కాంప్రహెన్షన్ అండ్ యూసేజ్, హెల్త్ అండ్ హాస్పిటల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ అంశాల నుంచి ఒక్కోదానిలో 20 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. అభ్యర్థులు సమాధానాలను ఓఎంఆర్ పత్రం మీద హెచ్‌బీ పెన్సిల్‌తో గుర్తించాలి. పరీక్ష సమయం గంటన్నర. ఈ పరీక్షలో అర్హత సాధించాలంటే కనీసం 25 శాతం మార్కులు రావాలి.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1500; దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1000
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** మే 30
- **ఎంట్రెన్స్ టెస్ట్‌కు సంబంధించిన ఫ్రీ కోచింగ్ క్లాసెస్:** జూన్ 25 నుంచి 29 వరకు
- **పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** జూన్ 30
- **ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాలు విడుదల:** జూలై 10
- **వెబ్‌సైట్:** www.dshm.co.in, www.osmania.ac.in

డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎంటెక్

పుణెలోని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ(డీఐఏటీ)- ఫుల్ టైమ్ ఎంటెక్ (సెల్ఫ్ ఫైనాన్స్‌డ్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. రాత పరీక్ష ద్వారా రెండు ఫేజ్‌లలో అడ్మిషన్స్ ఇస్తారు. ఇంకా సీట్లు మిగిలిన పక్షంలో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తారు.

విభాగాలు - స్పెషలైజేషన్‌లు

- కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
- ఏరోస్పేస్ ఇంజనీరింగ్ - గైడెడ్ మిసైల్స్, యూఏవీ
- మెకానికల్ ఇంజనీరింగ్ - మెరైన్, ఆర్మమెంట్ అండ్ కంబాట్ వెహికిల్స్, మెకానికల్ సిస్టం డిజైన్
- ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -రాడార్ అండ్ కమ్యూనికేషన్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్, సిగ్నల్ ప్రాసెసింగ్ అండ్ కమ్యూనికేషన్, వీఎల్ఎస్ఐ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్
- రోబోటిక్స్ - ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్
- ఇతర విభాగాలు: సెన్సార్ టెక్నాలజీ, మోడలింగ్ అండ్ సిమ్యులేషన్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, డేటా సైన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీ.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో బీఈ/బీటెక్ లేదా మాస్టర్స్ డిగ్రీ(ఫిజిక్స్/అప్లయిడ్ ఫిజిక్స్/అప్లయిడ్ సైన్స్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్ సైన్స్/ఫొటోనిక్స్/మెటీరియల్ సైన్స్/ఇన్‌స్ట్రుమెంటేషన్ సైన్స్/నానో సైన్స్ అండ్ టెక్నాలజీ/అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ఇంజనీరింగ్ ఫిజిక్స్/రేడియో ఫిజిక్స్-ఎలక్ట్రానిక్స్/రిమోట్ సెన్సింగ్/కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/మేథమెటిక్స్/కెమిస్ట్రీ/ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/స్టాటిస్టిక్స్) లేదా ఎంసీఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 55 శాతం మార్కులు తప్పనిసరి.

రాత పరీక్ష: పరీక్షని ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. సంబంధిత స్పెషలైజేషన్ నుంచి 60 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష సమయం గంట.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు రూ.600; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.200

ఫేజ్-1:

- **ఈ-మెయిల్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 18

ఫేజ్-2:

- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** ఏప్రిల్ 19
- **ఈ-మెయిల్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 31
- **ఈ-మెయిల్:** mtech-admissions@diat.ac.in
- **వెబ్‌సైట్:** www.diat.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/NXB0Dazలో చదవండి.

ఆర్ఐఈఐలో డిప్లొమా, పీజీ డిప్లొమా

బెంగళూరులోని రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్, సౌత్ ఇండియా(ఆర్ఐఈఎస్ఐ)- దూరవిద్యా విధానంలో నిర్వహిస్తున్న 'డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్(డీఐఈసీ)', 'పీజీ డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్(పీజీడీఈఎల్‌టీ)' ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి విడివిడిగా నోటిఫికేషన్‌లు విడుదల చేసింది. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది.

డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్(డీఐఈసీ)

అభ్యర్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్; ఒకాబులరీ, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ స్కిల్స్ పెంపొందించేలా ప్రోగ్రామ్‌ను రూపొందించారు. ప్రోగ్రామ్‌లో భాగంగా ఫ్లూయెన్సీ, అక్యూరసీ, డిస్కోర్స్ మేనేజ్‌మెంట్ మాడ్యూల్స్‌తోపాటు ఒక ఆప్షనల్ మాడ్యూల్(ఇంగ్లీష్ లాంగ్వేజ్ పెడగాగి/ఇంగ్లీష్ ఫర్ బిజినెస్/ఇంగ్లీష్ ఫర్ మీడియా)కూడా ఉంటుంది. ప్రోగ్రామ్ మొత్తమ్మీద రెండు కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లు ఉంటాయి. మొదటిది రెండు రోజుల ప్రోగ్రామ్. దీనిని 2024 అక్టోబరులో ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. రెండోది 18 రోజుల ప్రోగ్రామ్. దీనిని 2025 ఏప్రిల్/మేలో ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఏ గ్రూపుతోనైనా ఇంటర్/పన్నెండో తరగతి/పీయూసీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రోగ్రామ్ ఫీజు రూ.4,000.

పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (పీజీడీఈఎల్‌టీ)

ఈ ప్రోగ్రామ్‌లో ప్రొఫిషియెన్సీ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, కోర్ ట్రెయినర్ - స్కిల్స్ - స్ట్రాటజీస్ - టెక్నిక్స్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తారు. లిజెనింగ్ అండ్ స్పీకింగ్, రీడింగ్, రైటింగ్, లాంగ్వేజ్ వర్క్, మెథడ్స్ అండ్ మెటీరియల్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, టీచర్ డెవలప్‌మెంట్, టీచింగ్ ప్రాక్టీస్ అంశాలు కూడా ఉంటాయి. ఆరు బుక్‌లెట్స్‌తో కూడిన లెర్నింగ్ మెటీరియల్ ఇస్తారు. వీటికి సంబంధించిన అసైన్‌మెంట్ వర్క్‌లు పూర్తిచేయాలి. ఈ ప్రోగ్రామ్‌లో కూడా రెండు కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లు ఉంటాయి. మొదటిది మూడు రోజుల ప్రోగ్రామ్. దీనిని 2024 అక్టోబరులో ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. రెండోది 22 రోజుల ప్రోగ్రామ్. దీనిని 2025 ఏప్రిల్/మేలో ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. కనీసం 80 శాతం అటెండెన్స్ తప్పనిసరి. ఈ ప్రోగ్రామ్‌ని గరిష్ఠంగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఏదేని డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రోగ్రామ్ ఫీజు రూ.10,000.

- **దరఖాస్తు ఫీజు:** రూ.250
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మే 31
- **దరఖాస్తుకు జత చేయాల్సిన పత్రాలు:** పదోతరగతి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్‌లు; ఆధార్ కార్డ్, రెండు ఫొటోలు.
- **ప్రోగ్రామ్‌లు ప్రారంభం:** జూన్ 1 నుంచి
- **వెబ్‌సైట్:** www.riesi.ac.in

SCHOLARSHIP ALERT

Kotak Suraksha Scholarship Program

Description: Kotak Securities Limited (KSL) invites applications from students studying in Classes 9 to 12 or pursuing general/professional graduation.


Eligibility: Open to PwD applicants currently studying in Classes 9 to 12 or pursuing general/professional graduation in India. Applicants must have secured at least 55% marks in their previous academic year. PAN India applicants are eligible. Annual family income of the applicants must not exceed INR 3,20,000.

Prizes & Rewards: Scholarship up to INR 1,00,000 per year

Last Date to Apply: 30-04-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/KSSP1



Global Scholarship Program AIS 2024

Description: Global Scholarship Program AIS 2024 is an opportunity offered by AIS Technolabs Pvt. Ltd. to undergraduate and post-graduate students. The main objective of this scholarship programme is to provide financial support and leadership opportunities to students in their preferred subjects.

Eligibility: Open for citizens of India or any country/ region. Applicants must have completed secondary school/high school education. Students must have applied for an undergraduate/postgraduate course in any subject from an accredited college/ institution/ university in the world. Candidates must have completed at least one term in the respective course and should not be a college dropout.

Prizes & Rewards: An annual scholarship up to two years and other benefits

Last Date to Apply: 15-05-2024

Application mode: via email only at - sunnyc@aistechnolabs.com

Short Url: www.b4s.in/aj/GSPA6

IET India Scholarship Award 2024

Description: The Institution of Engineering and Technology (IET) is inviting applications from undergraduate engineering students to sharpen their creativity, innovation, leadership, and excellence. The scholarship aims to recognise and nurture future engineering leaders in India.

Eligibility: Open for students studying in the 1st, 2nd, 3rd, or 4th year of a full-time regular undergraduate engineering program (in any field) at an AICTE/UGC-approved institution. The scholarship is also open for lateral entry students who join a B.Tech. program in the 2nd year. They must have cleared all regular credit courses in a single attempt. Applicants must have scored at least 60% in aggregate or an equivalent CGPA of at least six on a 10-point scale in the semesters cleared so far.

Prizes & Rewards: Scholarships worth INR 10,00,000

Last Date to Apply: 31-05-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/IET4

buddy4study.com

ఆర్‌పీఎఫ్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు

మొత్తం ఖాళీలు: 4,660

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్)/రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్(ఆర్‌పీఎస్ఎఫ్)లో కింద పేర్కొన్న ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఆర్ఆర్‌బీ రీజియన్లు: అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్మూ అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.

- కానిస్టేబుల్: 4,208
- సబ్ ఇన్‌స్పెక్టర్: 452

అర్హత: కానిస్టేబుల్ పోస్టులకు పదో తరగతి, ఎస్ఐ ఉద్యోగాలకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

వయోపరిమితి: 2024 జూలై 1 నాటికి కానిస్టేబుల్ పోస్టులకు 18-28 ఏళ్ల మధ్య; ఎస్ఐ పోస్టులకు 20-28 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రారంభ వేతనం: నెలకు ఎస్ఐ పోస్టులకు రూ.35,400; కానిస్టేబుల్ పోస్టులకు రూ.21,700.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు, దరఖాస్తునకు చివరి తేదీ: మే 14

వెబ్‌సైట్: https://rpf.indianrailways.gov.in/RPF/

నవ్య | చిత్రజ్యోతి

త్వరలోనే సెట్స్‌పైకి అఖండ-2



'సింహా', 'లెజెండ్', 'అఖండ' సినిమాలతో బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబో హ్యాట్రిక్ హిట్స్ కొట్టింది. మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగించే వీరి కలయికలో మరో చిత్రం ఎప్పుడెప్పుడా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయమై బోయపాటి శ్రీను మీడియాతో మాట్లాడారు. 'అఖండ'కు సీక్వెల్ ఎప్పుడని నన్ను ఎంతో మంది అడుగుతున్నారు. ప్రస్తుతం ఎటుచూసినా ఎన్నికల హడావుడే కనిపిస్తోంది. కాబట్టి ఎన్నికలు ముగిశాక ఈ సీక్వెల్‌పై అధికారిక ప్రకటన విడుదల చేస్తాం. వీలైనంత త్వరలో ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్తాం. 'అఖండ'లో పసిబిడ్డ, ప్రకృతి, పరమాత్మ అంశాలను చూపించాం. 'అఖండ-2'లోనూ సమాజానికి అవసరమైన మంచి సందేశాన్ని చూపించబోతున్నాం. దైవత్వం మనందరిలో ఒక భాగం. ఈ విషయాన్ని తెరపైకి తీసుకు వస్తే ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుంది" అని చెప్పారు.

టాలీవుడ్‌లోకి అక్షయ్ కుమార్



బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక తెలుగు చిత్రంలో నటించడం ఆయనకు ఇదే మొదటిసారి. ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొనడానికి హైదరాబాద్‌కు వచ్చిన అక్షయ్‌కు డాక్టర్ మోహన్‌బాబు, విష్ణు స్వాగతం పలికారు. భారీ అంచనాలతో, నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే న్యూజిలాండ్‌లో రెండు భారీ షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో అక్షయ్‌కుమార్ పాల్గొనే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రంలో మోహన్‌లాల్, ప్రభాస్, శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపుదిద్దుకుంటున్న 'కన్నప్ప' చిత్రానికి ముఖేశ్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ ఈ చిత్రానికి రచయితలు. కన్నప్ప కథను అందరికీ తెలిసే విధంగా ఇటీవల కామిక్ బుక్స్‌ను విడుదల చేయగా, వాటికి మంచి స్పందన వచ్చింది.

కన్నడ నటుడు ద్వారకేశ్ కన్నుమూత



ప్రముఖ కన్నడ నటుడు ద్వారకేశ్ (81) కన్నుమూశారు. వయోసహజ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ద్వారకేశ్ మంగళవారం ఉదయం తన నివాసంలోనే తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు బంగ్లీ షామారావు ద్వారకానాథ్. అయితే 'ద్వారకేశ్' గా చిత్ర పరిశ్రమలో ఆయన సుపరిచితులు. ఆయన 1964లో 'వీరసంకల్ప' ద్వారా సినీరంగంలో ప్రవేశించారు. కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ సహా ఎందరో ప్రముఖ నటులతో ఆరు దశాబ్దాలపాటు కలిసి నటించారు. హాస్యంతోపాటు విభిన్నమైన పాత్రల్లో రాణించారు. 15 సినిమాలకు దర్శకత్వం వహించడమే కాకుండా 50 సినిమాలు నిర్మించారు. ఆయన భార్య అంబుజా సరిగ్గా మూడేళ్లకిందట ఇదే రోజున మృతి చెందారు. ద్వారకేశ్‌కు ఆరుగురు సంతానం. మొదటి భార్యకు ఐదుగురు కుమారులు కాగా రెండో భార్య శైలజకు ఒక కుమారుడు ఉన్నారు. 'నా చిరకాల మిత్రుడిని కోల్పోయాను' అంటూ రజనీకాంత్ ఎక్స్ ఖాతా ద్వారా పేర్కొన్నారు. 'స్వశక్తితో ఎదిగిన గొప్ప నిర్మాత, దర్శకుడు ద్వారకానాథ్. ఆయన జ్ఞాపకాలు నా మదిలో పదిలంగా ఉన్నాయి' అని ఆయన పేర్కొన్నారు. ద్వారకేశ్ పార్థివదేహాన్ని సినీ, రాజకీయ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. అభిమానుల సందర్శన కోసం రవీంద్రకళాక్షేత్రలో బుధవారం ఆయన పార్థివ దేహాన్ని ఉంచి, ఆ తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

బెంగళూరు (ఆంధ్రజ్యోతి)

జానపద బాణీలతో యాదమ్మ



బాలాచారి కూరెళ్ల దర్శకత్వంలో తెరకెక్కిన హారర్ థ్రిల్లర్ 'భవనమ్'. సప్తగిరి, ధన్‌రాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్.బి.చౌదరి, వాకాడ అంజన్‌కుమార్, వీరేంద్ర సిర్వి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మంగళవారం ట్రైలర్‌ను, జానపద బాణీలతో సాగే 'యాదమ్మ' పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ఆర్.బి.చౌదరి మాట్లాడుతూ "దర్శకుడు బాలాచారి ఈ సినిమాను అద్భుతంగా తీశారు. ఇందులో ఉన్న అన్ని పాటలు ఆకట్టుకుంటాయి" అని చెప్పారు. దర్శకుడు బాలాచారి కూరెళ్ల మాట్లాడుతూ "దాదాపు 20ఏళ్ల తర్వాత ఈ నిర్మాణ సంస్థతో కలసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ సినిమా అందరినీ అలరిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొన్నారు.

సినిమా చూస్తూ నవ్వుతూనే ఉంటారు



చైతన్యా రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలు పోషించిన క్రైమ్ కామెడీ 'పారిజాత పర్వం'ఈ నెల 19న విడుదల కానుంది. సోమవారం రాత్రి జరిగిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'రెగ్యులర్ సినిమాలు కాకుండా ఇలాంటి డిఫరెంట్ చిత్రాలు రావాలంటే నిర్మాతలకు గట్స్ ఉండాలి. నేను ఎంజాయ్ చేస్తూ నటించిన సినిమా ఇది' అన్నారు. ఒక పది, పదిహేను నిముషాలు తప్ప మిగతా సినిమా చూస్తూ నవ్వుతూనే ఉంటారని సహ నిర్మాత అనంత్ సాయి చెప్పారు. ఏపీ, తెలంగాణ, కర్నాటక ప్రాంతాల్లో ఈ సినిమాను 125కి పైగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ చెప్పారు. దర్శకుడు సంతోష్ కంభంపాటి మాట్లాడుతూ 'కన్ఫ్యూజ్ కిడ్నాప్ డ్రామా ఇది. దానికి ఒక చిన్న థిన్ లైన్ ఉంది. ఆ లైన్ దాటితే ఆడియన్స్ కన్ఫ్యూజ్ అవుతారు. అందుకే నా మీద నమ్మకం ఉంచి సినిమా తీసిన నిర్మాతలకు ధన్యవాదాలు' అన్నారు. సినిమా బాగా వచ్చిందనీ, థియేటర్లలో ఈ నెల 19న చూడండి అని నిర్మాతలు మహీధర్ రెడ్డి, దేవేష్ చెప్పారు. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని హీరో చైతన్యా రావు తెలిపారు.

సినిమా నేపథ్యంలో



మణి సాయితేజ, వైడూర్య హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'రుద్రాక్షపురం'. ఆర్.కె.గాంధీ దర్శకత్వం వహించగా, కొండ్రాసి ఉపేందర్ నిర్మించారు. ప్రముఖ నటుడు నాగ మహేశ్, ఫిల్మ్ జర్నలిస్ట్ సురేశ్ కొండేటి, బి.వీరబాబు, అప్పాజీ కీలక పాత్రలు పోషించారు. సినిమా నేపథ్యంలో సాగే 'రుద్రాక్షపురం' చిత్రం ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ చిత్రానికి ఎడిటర్:డి.మల్లి, కెమెరామెన్: నాగేంద్రకుమార్, సంగీతం: ఎం.ఎల్ రాజా, ఘంటాడి కృష్ణ, జయసూర్య బొంపెం. ఈ కార్యక్రమంలో తెలుగు నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, దర్శకనిర్మాత లయన్ సాయివెంకట్, తదితరులు పాల్గొని సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

యాక్షన్ ఊచకోత



విశాల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'రత్నం' ఈ నెల 26న విడుదల కానుంది. హరి దర్శకత్వంలో కార్తికేయన్ సంతానం నిర్మించారు. ఈ సినిమాను సీహెచ్ సతీశ్ కుమార్, కె. రాజ్‌కుమార్ తెలుగులో విడుదల చేస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ఈ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. ఏపీ, తమిళనాడు సరిహద్దు గొడవల ఆధారంగా ఈ చిత్రం రూపుదిద్దుకుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. హీరోయిన్ కోసం హీరో చేసే ఊచకోత మాస్ యాక్షన్ జానర్లు ఇష్టపడే ప్రేక్షకులను అలరిస్తుంది. యాక్షన్‌తో పాటు లవ్ సీన్లకు కూడా సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ మంచి రీరికార్డింగ్ ఇచ్చారు.

కొత్త పాయింట్‌తో...



'కేరింత' మూవీ సినిమాలో కామెడీ టైమింగ్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు పార్వతీశం. ఆయన నటించిన లేటెస్ట్ చిత్రం 'మార్కెట్ మహాలక్ష్మి'. ప్రణీకాన్విక హీరోయిన్‌గా నటించారు. వియస్ ముఖేశ్ దర్శకత్వం వహించగా, అఖిలేశ్ కిలారు నిర్మించారు. ఈ నెల 19న 'మార్కెట్ మహాలక్ష్మి' విడుదలవుతోన్న సందర్భంగా చిత్ర దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. "ఈ సినిమాలో ఆడియెన్స్ ఇప్పటివరకు చూడని ఓ కొత్త పాయింట్‌ను టచ్ చేశాం. ప్యూర్ లవ్ స్టోరీతో వస్తోన్న ఈ సినిమాను కుటుంబసమేతంగా చూసేలా తెరకెక్కించాం. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేసే నా ఫ్రెండ్ ఒకరు కూరగాయలు అమ్మే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఈ సంఘటన స్ఫూర్తితో ఈ సినిమా కథను రాసుకున్నాను" అని చెప్పారు.

జర్నలిస్ట్ మాస్ నంబర్



నారా రోహిత్ హీరోగా నటించిన 'ప్రతినిధి 2' చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కుమార్ రజాబత్తుల, ఆంజనేయులు శ్రీతోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మాతలు. ఈ సినిమా నుంచి 'గల్లా యెత్తి' అనే మాస్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సమాజంలోని మంచి చెడుల గురించి ఆలోచింపజేసే విధంగా కాసర్ల శ్యామ్ ఈ పాట రాశారు. రామ్ మిరియాల పాడారు. మహతి స్వరసాగర్ సంగీత దర్శకుడు. భాను మాస్టర్ కొరియోగ్రఫీలో నారా రోహిత్ ఉత్సాహంగా డాన్స్ చేశారు. ఇందులో ఆయన న్యూస్ రిపోర్టర్ పాత్ర పోషించారు. సిరీ లెల్లా కథానాయిక.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/hxRRNOO లో చదవండి.


సోషల్ మీడియా బృందంతో నాదెండ్ల మనోహరం

గెలుపునకు సోషల్ మీడియా పాత్ర కీలకం
● డాక్టర్ నాదెండ్ల మనోహరం

తెనాలి రూరల్, ఏప్రిల్ 16: రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల అభ్యర్థుల గెలుపునకు సోషల్ మీడియా పాత్ర కీలకమని ఉమ్మడి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం అన్నారు. మంగళవారం పట్టణంలోని గౌతమ్ గ్రాండ్ హోటల్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ సోషల్ మీడియా సభ్యులతో నాదెండ్ల మనోహరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహరం మాట్లాడుతూ వైసీపీ సోషల్ మీడియా ఉమ్మడి పార్టీల అభ్యర్థులపై అనేక విధాలుగా పోస్టులు పెడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తూ రానున్న ఎన్నికల్లో లబ్ధిచేకూర్చుకునేలా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం ఇంటర్‌నెట్ ప్రతి ఒక్కరికీ స్మార్ట్ ఫోన్లలో అందుబాటులో ఉండటంతో సోషల్ మీడియా వేదికగా వచ్చే పోస్టులపై వెంటనే స్పందిస్తున్నారని చెప్పారు. గతంలో కంటే ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఎటువంటి పోస్ట్ పెట్టినా దానిని ప్రజలు మంచిదా, చెడ్డదా అన్న ఆలోచన చేసే పరిస్థితి కనిపించడంలేదన్నారు. ఉమ్మడి పార్టీల అభ్యర్థులపై వైసీపీ సోషల్ మీడియా తనదైన శైలిలో అసత్య ప్రచారాలకు తెరలేపి అభ్యర్థులపై ప్రజల్లో ఉన్న ఆదరణను తగ్గించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఐటీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల సోషల్ మీడియా ప్రతినిధులందరూ కూడా యాక్టివ్‌గా ఉంటూ కలిసికట్టుగా వైసీపీ తప్పుడు ప్రచారాలను అడ్డుకట్టవేయాలన్నారు. విమర్శల పోస్టుల ద్వారా ప్రజలకు మంచి జరగదన్న విషయాన్ని అందరం గుర్తుంచుకుని ఉమ్మడి పార్టీల సిద్ధాంతాలను, అభ్యర్థులు గెలవడం ద్వారా ప్రజలకు, ప్రాంతానికి జరిగే మంచిని తెలిపేలా పోస్టులు పెట్టాలన్నారు. గతంలో ఐటీడీపీపై అనేక విధాలుగా వైసీపీ కేసులు పెట్టి వేధించిన విషయాన్ని ప్రస్తావించి తగిన సమయంలో వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోసం ఉమ్మడి సోషల్ మీడియా సభ్యులందరూ ఒకతాటిపై నడిస్తూ పార్టీని మరింత బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా సైనికుల్లా పనిచేయాలని ఆమె కోరారు. టీడీపీ నాయకులు పాలడుగు ప్రణీత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ నాయకులు పాటిబండ్ల రామకృష్ణ, ఐటీడీపీ జెట్టిరేణుక, ముళ్లపూడి వెంకట్, నిమ్మకాయల రమ్య, మురళి, పలువురు ఉమ్మడి పార్టీల సోషల్ మీడియా బృంద సభ్యులు పాల్గొన్నారు.


పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ శేషన్న, రామచంద్రరావు తదితరులు

పారిశుధ్య పనుల్లో అలసత్వం వద్దు
● మున్సిపల్ కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట ఏప్రిల్ 16: పట్టణంలోని పారిశుధ్య పనులలో అలసత్వం వద్దని మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న మున్సిపల్ కార్మికులను హెచ్చరించారు. స్థానిక బీసీ కాలనీలో మంగళవారం ఖాళీ స్థలాల్లోని నీటి కుంటలలో మున్సిపల్ కమిషనర్ శేషన్న పారిశుధ్య కార్మికులతో ఆయిల్ బాల్స్‌ను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను బాగు చేసుకొని, మెరకలు తోలించుకోవాలని కోరారు. ఖాళీ స్థలాలను వదిలివేయడం వలన ముళ్ళకంపలు, పిచ్చిచెట్లు పెరిగి నీరు నిలిచి తద్వారా దోమలు వ్యాప్తి చెంది, వ్యాధులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటినుంచి చెత్త సేకరణ నూరుశాతం జరిగితే రోడ్ల వెంట చెత్తకుప్పలు కానరావన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, ఎం.సుబ్బారావు, శానిటరీ సెక్రటరీ విజయచందర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వరావు, సిబ్బంది

జేఎంజే చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ

తెనాలి, మారీసుపేట ఏప్రిల్ 16: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్లు త్రీటౌన్ ఎస్ఐ వెంకటేశ్వరావు తెలిపారు. పట్టణంలోని జేఎంజే మహిళ కళాశాల వద్ద తెనాలి-గుంటూరు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం వాహనాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున తనిఖీలలో వాహనాల నంబర్లను రికార్డుల్లో పొందుపరుస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధలను పాటించాలని, వాటిని అతిక్రమించి వాహనాలలో నగదు, మద్యం వంటి వాటిని తరలిస్తే చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో త్రీటౌన్ పోలీసు సిబ్బంది, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయానికి రూ.10వేల విరాళం

చేబ్రోలు, ఏప్రిల్ 16: మండల పరిధిలోని శలపాడు గ్రామానికి చెందిన రామాలయానికి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీపీఎస్ వర ప్రసాదరావు రూ.10,116/- విరాళంగా ఇచ్చారు. ఈ చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం పాఠశాలలో అందజేశారు.

మద్యం విక్రేత అరెస్టు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 16: మద్యం విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసినట్లు అర్బన్ ఎస్ఐ రాజ్‌కుమార్ మంగళవారం తెలిపారు. పట్టణంలోని వీవర్స్ కాలనీ వద్ద సోడాలు నిర్వహిస్తుండగా జొన్నాదుల సాంబ్రాజ్యం ను అదుపులోకి తీసుకొని ఆరు మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీరామ నవమి ఉత్సవాలకు ఏర్పాట్లు
● బోసురోడ్డు, మెయిన్ రోడ్డులో విశాలమైన చలువ పందిళ్లు


విద్యుద్దీపాలతో వెలిగిపోతున్న దొంగరాముని ఆలయం

తెనాలి అర్బన్, ఏప్రిల్ 16: శ్రీరామ నవమి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆంధ్రా ప్యారిస్ తెనాలి ముస్తాబైంది. అపర భద్రాద్రిగా వినుతికెక్కిన పట్టణంలో శ్రీసీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించేందుకు అన్నిచోట్ల ఏర్పాట్లు గావించారు. మెయిన్ రోడ్డు మొత్తం గాడిబావి సెంటర్ నుంచి గాంధీచౌక్ వరకు చలువ పందిళ్లతో తీర్చిదిద్దారు. ఈ రహదారి అనుబంధ రోడ్లు కూడా కల్యాణం కోసం పందిళ్లువేసి అలంకరించారు. గాడిబావి సెంటర్‌లోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో కల్యాణం కోసం ముస్తాబు చేశారు. 1919లో ఇక్కడ దీపపు సిమ్మె ఏర్పాటు చేసుకుని భక్తులు భజనలు చేసేవారు. బ్రిటీష్ ప్రభుత్వం దేవాలయ నిర్మాణానికి అంగీకరించకపోవడంతో గ్రామస్తులంతా కలిసికట్టుగా రాత్రి పూట చిన్న ఆలయం నిర్మించి తెల్లవారేలోగా ప్రతిష్ట కూడా పూర్తి చేశారు. దీంతో దొంగరాముని గుడిగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది. భద్రాచలంలో ఉన్న విధంగా ఇక్కడ శ్రీసీతారామ చంద్రులు ఒకేశిలపై ఉండటం విశేషం. క్రమేణా ఆలయాన్ని అభివృద్ధి చేసి మూడు గాలి గోపురాలతో జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన రామాలయంగా తీర్చిదిద్దారు. ఇక్కడ ప్రతిఏటా ఉగాది నుంచి నవమి వరకు ప్రత్యేక అలంకారాలు, గ్రామోత్సవాలు, కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆలయంలో సంతానం లేని వారికి గరుడ ముద్దల ప్రసాదం అందిస్తారు. బోసురోడ్డులోని హనుమాన్‌చౌక్‌లో ఉగాది నుండే చలువ పందిళ్లు వేసి సీతారాముల వారికి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ శాంతి కల్యాణం నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. 92 ఏళ్లుగా ఈ మందిరంలో ఉగాది నుంచి నవమి వరకు ఉత్సవాలు నిర్వహించి పెద్దఎత్తున అన్నదానం చేస్తున్నారు. ఈ ఏడాది కూడా నిత్య పూజలు, రామాయణ కాలక్షేపం, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. పట్టణంలోని పలు రామాలయాల వద్ద చలువ పందిళ్లు వేసి కమిటీల ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు గావించారు. పందిళ్లను రంగు రంగుల విద్యుద్దీపాలు, వస్త్రాలతో అలంకరించారు. ప్రతి ఏటా మెయిన్ రోడ్డులో పెద్ద సంఖ్యలో వ్యాపార కుటుంబాలు సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. 42ఏళ్లుగా హనుమాన్ చౌక్‌లో నిర్వహిస్తున్న కల్యాణానికి శ్రీసీతారామ అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నారు. ఈ ఏడాది కూడా 10వేల మందికి పైగా అన్నదానం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. మందిర కమిటీ కార్యదర్శి కె.సూర్యనారాయణమూర్తి, బాలగోపాల్, విద్యాధర్, రవిశంకర్, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు. గాడిబావి సెంటర్‌లో ఈవో అమర్‌నాథ్, అర్చకులు గురునాథ ప్రసాదశాస్త్రి ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు.


కల్యాణం కోసం విక్రయిస్తున్న విగ్రహాలు


గాడిబావి సెంటర్‌లోని సీతారాముని విగ్రహాలు

పొన్నూరులో...

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 16: శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించేందుకు పొన్నూరు, చేబ్రోలు మండలాల్లోని రామ మందిరాలు రామాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. పట్టణంలోని తెలగపాలెం కోదండ రామాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. చలువ పందిళ్లు వేశారు. వీరాంజనేయ స్వామి ఆలయంలోని దశావతారాల ఆలయం, ఎస్‌పీపీ రోడ్డులోని రామమందిరం, నేతాజీనగర్ కోదండ రామాలయం, పాతపొన్నూరు ఆంజనేయస్వామి ఆలయం, మండలపరిధిలోని వడ్డిముక్కల, చింతలపూడి, వల్లభరావుపాలెం తదితర గ్రామాల్లోని కోదండ రామాలయాల్లో నవమి వేడుకలకు ఏర్పాట్లను పూర్తి చేశారు.

పెమ్మసాని, నాదెండ్లను గెలిపించండి
● ఎన్నికల ప్రచారంలో మనోహరం, రాజ్యలక్ష్మి

తెనాలి, మారీసుపేట ఏప్రిల్ 16: రానున్న ఎన్నికలలో రాష్ట్రాభివృద్ధికి నాదెండ్ల మనోహర్‌ను, పెమ్మసాని చంద్రశేఖర్‌లను గెలిపించండని జనసేన పీఏసీ చైర్మన్, తెనాలి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం, పెమ్మసాని చంద్రశేఖర్ సోదరి పెమ్మసాని రాజ్యలక్ష్మి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 30వ, 32వ వార్డులలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్ గ్లాసు గుర్తుకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌కు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రజలందరూ ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిపార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాదెండ్ల మనోహరం, పెమ్మసాని రాజ్యలక్ష్మి తదితరులు

పార్టీ శ్రేణులందరూ అప్రమత్తంగా వ్యవహరించాలి
● మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి రూరల్, ఏప్రిల్ 16: మరికొద్దిరోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్నాయని పార్టీ శ్రేణులందరూ అప్రమత్తంగా ఉండి ఉమ్మడిపార్టీల అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కొత్తపేట టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మేనిఫెస్టో పథకాల ఇంటింటి ప్రచారం, ఓట్ల సవరింపు, పోలింగ్ రోజు 85ఏళ్ల వయస్సు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటివద్ద నుంచి ఓటు వేసే విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళుతున్న తీరు, పలు అంశాలపై ఆయన పార్టీ శ్రేణులతో సమీక్షించారు. అనంతరం ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడుతున్నాయని, సమయం కొద్దిరోజులు మాత్రమే ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి ప్రచారం ముమ్మరంగా సాగించాలన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ శ్రేణులపై పెట్టిన కేసులు, చేసిన దాడులు, అధినాయకుడిని అక్రమంగా జైలుకు పంపిన తీరు, భువనమ్మను నోటికొచ్చినట్లు దుర్భాషలాడిన విధానాన్ని పార్టీ శ్రేణులందరూ గుర్తుంచుకుని ఉమ్మడి అభ్యర్థుల నాయకత్వాన్ని బలపరుస్తూ భారీ మెజారిటీతో గెలుపించుకునేలా బలమైన సంకల్పంతో ముందుకు నడవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, నరేంద్రమోడీలు ఎన్నికల మేనిఫెస్టోగా ప్రజలకు చేయనున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రానికి జరగనున్న మంచిని నిశితంగా వివరించాలన్నారు. జగన్ పాలనలో పెరిగిన ధరలను, ఇసుక కొరతతో కార్మికులు ఉపాధి కోల్పోయిన తీరును గుర్తు చేయాలని చెప్పారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని ఎక్కడా అమలుచేయకుండా మహిళలను మోసం చేసిన తీరును కూడా వారికి తెలిపి చైతన్యవంతులను చేయాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ క్రాస్ ఓటింగ్‌కు అవకాశంలేకుండా తగిన జాగ్రత్తలు వహించాలని కోరారు. తాను చంద్రబాబు ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాల్లో పర్యటించాల్సి వస్తుందని పార్టీ శ్రేణులందరూ గమనించి మనపై ఉన్న కర్తవ్యాన్ని నెరవేర్చాలని ఆయన పిలుపునిచ్చారు. పెద్దసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్ మార్చురీ బాక్సు వితరణ

తెనాలి మారీసుపేట, ఏప్రిల్ 16: పేదల మృతదేహాలను భద్రపరుచుకునేందుకు ఈదర రామారావు చార్టిబుల్ ట్రస్ట్ మార్చురీ బాక్స్‌ను సమకూర్చడం అభినందనీయమని టీడీపీ నాయకులు పాలడుగు సురేంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని పెదరావూరులో కొడాలి శకుంతలమ్మ, రామచౌదరిల జ్ఞాపకార్థం ఈదర రామారావు చార్టిబుల్ ట్రస్ట్ సహకారంతో తెలుగు బాప్టిస్టు చర్చి ప్రెసిడెండ్ చొప్పర సుధాకర్‌కి ట్రస్ట్ అధ్యక్షుడు ఈదర వెంకటపూర్ణచంద్ మార్చురీ బాక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో దైవసహాయకులు డాక్టర్ చిట్టిబాబు, గ్రామ టీడీపీ నాయకులు పాలడుగు సురేంద్ర, చర్చి కమిటీ సభ్యులు రాంబాబు, కె. ప్రభుదాసు, వి.మోహన్. కె. శ్యామ్యూల్, పి. సుధాకర్, ఎన్. లాభాన్, పిజయోహాన్, ఆర్ మరియదాసు తదితరులు పాల్గొన్నారు.


చర్చి అధ్యక్షుడు చొప్పర సుధాకర్‌కు మార్చురీ బాక్సును అందజేస్తున్న ఈదర వెంకటపూర్ణచంద్


కందుకూరికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయాధికారి సునీత, విద్యార్థులు

కందుకూరి సేవలు చిరస్మరణీయం
● గ్రంథాలయాధికారి కడియాల సుజాత

తెనాలి రూరల్, ఏప్రిల్ 16: సమాజంలో మూఢనమ్మకాలపై ప్రజల్లో చైతన్యం నింపి వాటి నిర్మూలనకు కందుకూరి వీరేశలింగం పంతులు చేసిన సేవలు చిరస్మరణీయమని కొలకలూరు శాఖ గ్రంథాలయ అధికారిని కడియాల సుజాత అన్నారు. మంగళవారం సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పరస్కరించుకుని మండలంలోని కొలకలూరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి కడియాల సుజాత ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘసంస్కర్తగా వీరేశలింగం పంతులు సమాజంలోని మూఢనమ్మకాలను పారదోలేందుకు ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించి చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం
● జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి

తెనాలి క్రైం, ఏప్రిల్ 16: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా మెలగాలని జిల్లా అగ్నిమాపక అధికారి కె.కృష్ణారెడ్డి సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని పాఠశాలలు, కూడలి ప్రాంతాల్లో అగ్నిప్రమాద నివారణపై ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా వాటిని నుంచి ప్రాణాలను కాపాడుకోవాలో, ఆస్తులను సంరక్షించుకోవాలో వివరించారు. ఫైర్ టెండర్ ఉపయోగించి అగ్నిప్రమాదాలు ఎలా నివారించాలో మాక్‌డ్రిల్ ద్వారా డెమో నిర్వహించారు. విద్యార్థులకు అగ్నిప్రమాద నివారణ యంత్రాలు ఉపయోగించి అగ్నిప్రమాదాలు నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు ఫైర్ సిబ్బంది సూరిబాబు, షేక్ సాయిబాబు, జీవి.సుబ్బారావు, కుర్రా శ్రీనివాసరావు, ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 16: వేసవిలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపకశాఖ అధికారి టి.ప్రసాదరావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాల, పట్టణంలోని పలు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మంటలు చెలరేగిన సమయంలో నీటిని చిలకరించి మంటలు అదుపు చేసే పద్ధతులను ప్రయోగపూర్వకంగా తెలియజేశారు. అగ్నితో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. కార్యక్రమంలో అగ్ని మాపక శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీవో కార్యాలయంలో రాజీనామా పత్రం అందజేస్తున్న వలంటీర్లు

12మంది వలంటీర్ల రాజీనామా

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 16: మండల పరిధిలోని ములుకుదురు గ్రామానికి చెందిన 12మంది వలంటీర్లు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో రాజీనామాలను అందజేశారు. ఇటీవల వలంటీర్లపై వచ్చిన ఆరోపణలు నేపథ్యంలో పొన్నూరు నియోజకవర్గంలో 101మంది వలంటీర్లను ఎన్నికల అధికారి విధుల నుంచి తొలగించారు. అయితే ఎన్నికల విధులలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న వలంటీర్లపై చర్యలు తీసుకోగానే అధికార పార్టీకి చెందిన నాయకులు వలంటీర్లను ఒత్తిడిపెట్టి రాజీనామా చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

తెనాలిలో 27 మంది...

తెనాలి మారీసుపేట, ఏప్రిల్ 16: వలంటీర్ల రాజీనామాల పరంపర కొనసాగుతోంది. సోమవారం పట్టణంలోని వార్డు వలంటీర్లు దాదాపుగా 25మంది రాజీనామా చేయగా మంగళవారం సుమారు 27మంది వరకూ రాజీనామా పత్రాలను సచివాలయ అధికారులకు అందజేశారు. రానున్న 10రోజులో మరింతమంది రాజీనామాలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.


అధికారికి రాజీనామా పత్రాలు సమర్పిస్తున్న వలంటీర్లు



వీరేశలింగం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సమితి సభ్యులు

ఘనంగా తెలుగునాటక రంగ దినోత్సవం

తెనాలిఅర్బన్, ఏప్రిల్ 16: గాంధీనగర్‌లోని ఇస్కఫ్ కార్యాలయంలో తెలుగు నాటకరంగ దినోత్సవం నిర్వహించారు. అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యంలో మంగళవారం కందుకూరు వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. న్యాయవాది పొన్నం విజయ్‌కుమార్ మాట్లాడుతూ, నాటి సమాజంలో మూఢ నమ్మకాలను తొలగించి ప్రజల్లో చైతన్యం తెచ్చారని చెప్పారు. సమాజంలో రుగ్మతలను తొలగించేందుకు కళాకారులు, కళారంగం దోహదపడిందన్నారు. బొల్లిముంత కృష్ణ, తన్నీరు శివశంకర్, సూర్య, మల్లేశ్వరరావు, లక్ష్మణరావు, సుబ్రహ్మణ్యం, రఘునాథరావు, విజయసారథి, లక్ష్మణరావు ప్రసంగించారు.

తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో...

తెనాలి అర్బన్, ఏప్రిల్ 16: తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో మంగళవారం రాత్రి తెలుగునాటక రంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమతా ఆర్ట్ థియేటర్, ప్రజ్వలిత ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అనితరుడు పుస్తక పరిచయ సభ నిర్వహించారు. గుమ్మా సాంబశివరావు, అంబటి మురళీకృష్ణ, గరికపాటి సుబ్బారావు, పుస్తక కవితంతారంగ విశ్లేషణ చేశారు. జుగాష్ అధ్యక్షతన జరిగిన సభలో సమతా ఆర్ట్ థియేటర్ వార్షికోత్సవం సందర్భంగా ముట్టడి నాటకం ప్రదర్శించారు. నటీనటులు, సాంకేతిక బృందాన్ని సన్మానించారు. మానవరాజ్యంలో సాంఘిక నాటికలో బెల్లంకొండ వెంకట్, కనపర్తి మధుకర్, రామరాజు తదితరులు నటించిన ఈ నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా తేజస్వి ప్రఖ్య శిష్యబృందం పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కనపర్తి రత్నాకర్, అజయ్‌కుమార్, ప్రకాష్, కనపర్తి బాబురావు, మొవ్వా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మృదంగ విద్వాంసునికి సన్మానం

తెనాలి అర్బన్, ఏప్రిల్ 16: మృదంగ విద్వాంసుడు మోతుకూరి నగధరరావును ఘనంగా సన్మానించారు. స్వర లయ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం రంగస్థల దినోత్సవం నిర్వహించారు. సాయి లక్కరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాటకాన్ని రక్తి కట్టించేందుకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. 13ఏళ్ల వయసు నుంచే మృదంగం నేర్చుకోవడం గొప్ప విషయమన్నారు. పొన్నపల్లి గోపాలకృష్ణ, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


కళాకారుడు నగధరరావును సన్మానిస్తున్న వేదిక సభ్యులు

వేసవిలో పశువులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
● మండల పశువైద్యాధికారి సాయిసతీష్‌రాజ్

కొల్లిపర, ఏప్రిల్ 16: వేసవిలో పశువులపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి ఎస్.సాయిసతీష్‌రాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర పంచాయతీ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ ద్వారా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయిసతీష్‌రాజ్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల కారణంగా పశువులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. వడదెబ్బ తగిలిన పశువుకు పాల ఉత్పత్తి తగ్గుందన్నారు. ఈ కాలంలో పశువుల పాకలు చుట్టూ గోనే సంచులను కట్టి తరుచూ తడుపుతూ ఉండాలన్నారు. డీఆర్‌డీఏ ఏపీఎం ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించటానికి గ్రామసభ ముఖ్య ఉద్దేశమన్నారు. డ్వాక్రా సంఘాలపరంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామ సభలో సర్పంచ్ పిల్లి రాధిక, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.


ఫార్మా సూటికల్ సదస్సులో పాల్గొన్న ఏఎస్ఎన్ ఫార్మసీ విద్యార్థులు

ఏఎస్ఎన్ విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డు

తెనాలి అర్బన్, ఏప్రిల్ 16: జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫార్మా సూటికల్ సదస్సులో ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డు లభించింది. ఇండియన్ ఫార్మా సూటికల్ అసోసియేషన్, ఇండియన్ ఫార్మా సూటికల్ స్టూడెంట్ ఫోరం, పణిపట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ సంయుక్తంగా ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు సదస్సు నిర్వహించింది. 13వ జాతీయ ఇండియన్ ఫార్మాసూటికల్ అసోసియేషన్ స్టూడెంట్ కాంగ్రెస్ పేరిట ఎంపవరింగ్ ఫ్యూచర్ పెర్ఫార్మెన్స్ ఫర్ నావిగేటింగ్ హెల్త్‌కేర్ టెక్నాలజీ అనే అంశంపై జరిగిన సదస్సులో 46మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఐపీఏఎస్ఎఫ్ చాప్టర్స్‌లో బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డు కైవసం చేసుకున్నారని ప్రిన్సిపాల్ కె.వెంకటరమణ తెలిపారు. కళాశాల చైర్మన్, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అవార్డు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.